నవ దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం 11, ఫిబ్రవరి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



## నిఘా నీడలో పాత బస్‌స్టాండ్





2 లో..

# డి.హెచ్.ఎస్.ఓ కు మెమో జారీ

- సంవత్సరాలు గడిచినా సబ్సిడి రాలే సూర్య కథనానికి స్పందించిన ఉద్యానవన శాఖాధికారులు
- మెమోలు కాదు సస్పెండ్ చేయాలంటున్న రైతులు



సంవత్సరాలు గడిచినా
సబ్సిడి రాలే
సూర్య ఎఫెక్ట్

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్: రైతన్నలను బాగు చేయాలని ప్రభుత్వాలు నానా ప్రయత్నాలు చేస్తుంటే, అధికారులు మాత్రం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అపహాస్యం చేస్తున్నారని. అకాల వర్షాలు, గాలి దుమారాలు, ప్రకృతి వైపరీత్యాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆలోచించిన ప్రభుత్వం ,ప్రకృతి వైపరీత్యాలు తట్టుకుంటూ,రైతులకు సిరులు కురిపించే పామాయిల్ సాగును ప్రోత్సహించడమే కాకుండా, అందుకనుగుణంగా ఫ్యాక్టరీల నిర్మాణం కూడా చేపట్టిందని.అటు ప్రభుత్వం మద్దతు ఉండడంతో రైతులు కూడా పామాయిల్ సాగుతో కోటీశ్వరులు కావచ్చని కలలు కన్నామని. ప్రకృతి వైపరీత్యాల మాట అలా ఉంచితే, అధికారుల అలసత్వం, పర్యవేక్షణ లోపంతో కోటీశ్వరులు మాట పక్కన పెడితే, భారీగా పెట్టుబడి పెట్టాల్సి రావడం,ప్రభుత్వం నుండి అందాల్సిన సబ్సిడీలు సంవత్సరాలు గడిచిన అందకపోవడం, కుంటి సాకులతో సగం సబ్సిడీలు అతి కొద్ది మంది రైతులకు మాత్రమే అందిస్తుడడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని అధికారుల తీరుపై మండిపడుతున్నారు.

అధికారుల పర్యవేక్షణ కరువు

టి.ఎస్ ఆయిల్ ఫెడ్ ,ఉద్యానవన శాఖల నుండి రైతుకు అందని మద్దతు

మొక్కలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న టి.ఎస్ ఆయిల్ ఫెడ్ సంస్థ

26 మందికి బదులు 4గురితో సరి పెడుతున్న ఉద్యానవన శాఖ

సబ్సిడీపై పొంతన లేని సమాదానాలు చెప్తున్న అధికారులు

2లో

2 లో..

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

సంవత్సరాలు గడిచినా సబ్సిడి రాలే అంటూ సూర్య దినపత్రికలో ప్రచురితమైన కథనానికి ఉద్యానవన శాఖాధికారులు స్పందించారు. డి.హెచ్.ఎస్.ఓ కు మెమో జారీ చేశారు. పామాయిల్ సాగు చేస్తున్న రైతులను ప్రోత్సహించాలనే సంకల్పంతో ప్రభుత్వం వివిధ రకాలుగా సబ్సిడీ అందించి ప్రోత్సహిస్తుండగా, కొందరి అధికారుల నిర్లక్ష్యం రైతుల పాలిటి శాపంగా మారింది.

## మహాలక్ష్మి పథకంలో సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



2 లో..

## శిశు గృహం సంరక్షణలో నెలల పాప



2 లో..

ఖమ్మం, (సూర్య బ్యూరో )

జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఖమ్మం ఆధ్వర్యంలో ఖమ్మం లోని శిశు గృహాలో నెలల పాపను సంరక్షణలో ఉంచబడినట్లు

## ఉమ్మడి జిల్లావ్యాప్తంగా తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- కాంగ్రెస్ శ్రేణులు, పొంగులేటి అభిమానుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



2 లో..

# ప్రమాద కరంగా రోడ్లు

- మా రోడ్లు ఎట్లా భావనలో ఓటర్లు - ఎన్నాళ్ళు ఈ నరకం అంటూ ఆగ్రహం

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్

ఖమ్మం రూరల్ మండలంలోని పలు ప్రధాన రహదారులు పాలకుల పరువు తీస్తున్నాయి. పల్లెగూడెం నుండి మంగళగూడెం ప్రతిరోజు ఖమ్మం బ్రతుకు దేరువుకని వెళ్లే ప్రజలు అనునిత్యం రద్దిగా ఉండే రోడ్డు పెద్ద పెద్ద గుంతలు పడి అత్యంత ప్రమాదకరంగా మారి వేలెత్తి చూపుతున్నాయి. సంవత్సరాల తరబడి పరిస్థితి దిగజారుతున్న కన్నెత్తి చూడకపోవడంతో రోడ్లు మరోపక్క ఓటర్లు సిగ్గుపడుతున్నారు. అత్యంత ఆధ్వానమైన రోడ్ల తో ప్రాణాలు పోతుంటే



2 లో..

# నిఘా నీడలో పాత బస్టాండ్

సూర్యా ప్రతినిధి ఖమ్మం. పాతబస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఈ మధ్య కాలంలో అసాంఘిక కార్యక్రమాలు ఎక్కువ అవుతుండడంతో పోలీస్ శాఖ అప్రమత్తమైంది నేరాల నియంత్రణ లో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీసు,ఆర్టీసీ అధికారుల సమన్వయంతో ఖమ్మం పాత బస్టాండ్ అవరణలో ఏర్పాటుచేసిన తొమ్మిది సీసీ కెమెరాలను ఆర్టీసీ డిపోమేనేజర్ బి.శ్రీనివాసరావుతో కలసి టౌన్ ఏసీపీ హరికృష్ణ శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత బస్టాండ్ పరిసరాలలో నేరాలతోపాటు అసాంఘీక కార్యకాలాపాలపై నిఘా పెట్టేందుకు ఆర్టీసీ అధికారుల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు నేరాలు జరిగిన సందర్భాలలో పోలీస్ దర్యాప్తుకు, నేరాలకు పాల్పడిన వ్యక్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతోగానో దోహదపడతాయన్నారు ఇవి వుంటే నేరస్థులు దొంగతనాలు చేసేందుకు వెనకడుగు వేస్తారని తెలిపారు. ప్రయాణికులు సైతంతమ బ్యాగ్ లు విలువైన వస్తువులతో నిర్భయంగా ప్రయాణం చేస్తారన్నారు మాదక ద్రవ్యాలు,గంజాయిని అరికట్టడానికి పోలీసుశాఖ ఆధ్వర్యంలో నగరంలో నిరంతరం నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో సిఐ ఉదయ్ కుమార్ ఆర్టీసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ప్రమాద కరంగా రోడ్లు



నిద్ర నటించడంపై ఆగ్రహావేషాలు వ్యక్తమవుతున్నాయి. చీకటి పడితే ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని ప్రయాణాలు చేయాల్సి వస్తుందని ప్రజల వాహనాదారులు బాంబేలు ఎత్తుతున్నారు. తీర్దాల వెళ్ళే క్రమంలో రోడ్డు పట్టపగలే నరకం చూపిస్తుంటే తట్టుకోలేకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నరూ..
మరమ్మత్తులు చేసి ప్రాణాలను నిలిపే ప్రయత్నం కూడా అని ప్రశ్నిస్తున్నారు. వారినైనా మేము ఎన్నుకున్నదని ప్రతి ఒక్కరు వాపోతున్నారు.. మరోసారి త్వరలో గ్రామ సర్పంచ్ ఓట్లు ఉండగా ఓట్లు అడిగేందుకు ఏ విధంగా వస్తారని వాహనదారులు ప్రజలు ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. పల్లెగూడెం గోళ్లపాడు మంగళగూడెం శ్రీ సంగమేశ్వరుని దేవస్థానం తీర్థాల మహాశివరాత్రి జాతర ఖమ్మం జిల్లాలోని అత్యంత వైభవంగా జరిగే జాతర సమీక్ష జరిగినప్పటికీ రోడ్డు మరమ్మతులే చేస్తా అన్నారు.. డబల్ రోడ్డు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ కూడా స్థానికులు రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పాలేరు శాసనసభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులు చెవిన వేయకపోవడంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం హడావుడిగా ఎన్నికలు రావడంతో శంకుస్థాపన చేసిన విషయం విధితమే త్వరలోనే పలుచోట్ల లింక్ రోడ్లు మరియు ఆర్ అండ్ బి రోడ్డు చూసిన ఏముంది గర్వకారణమని కొన్ని రోడ్లు ఆధ్యాన్నమని ప్రజల నోట గుసగుసలా ఆడుతున్నాయి ఇప్పటికైనా మా గ్రామాలకు డబల్ రోడ్డు కావాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు..



## ఉమ్మడి జిల్లావ్యాప్తంగా తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఖమ్మం, (సూర్య బ్యూరో)** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పొంగులేటి అభిమానుల ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల సేవాకార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కటింగ్ లు నిర్వహించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయంలో కేక్ ను కట్ చేశారు. ఆయా ప్రాంతాల్లోని వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలు, మానసిక వికలాంగుల కేంద్రాల్లో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. పలు చోట్ల పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... మంచితనం, కలుపుగోలు తనంతో అందరినీ సమన్వయం చేసుకునే తీరు దయాకర్ రెడ్డి సొంతమని కొనియాడారు. ప్రజలను అక్కున చేర్చుకునే ఆత్మీయ నేస్తంగా పొంగులేటి పక్షాన దయాకర్ రెడ్డి నిలవడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దయాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా వికలాంగులకు గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆటో ప్రయాణం




### పొంగులేటి వీరాభిమాని సిఐటియు ఆటో యూనియన్ నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాల ఇన్చార్జి తుంబురు దయాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా సిఐటియు ఆటో యూనియన్ నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ వికలాంగులు గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆటో సర్వీస్ అందించారు ఈ సందర్భంగా ఆటో ప్రసాద్ మాట్లాడుతూ నగరంలో ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యత్వ నమోదు ప్రారంభం




ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యత్వ నమోదు ముమ్మరంగా ప్రారంభమైంది. శనివారం నగరంలోని గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యాలయంలో వివిధ శాఖల నుంచి గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి,కోశాధికారి శేషు ప్రసాద్ తెలిపారు. సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు జీ.రమేష్, వాసిరెడ్డి శ్రీనివాస్, నయీమ్ పాష, కుతుంబాక శ్రీనివాసరావు శాస్త్రి, నాగేశ్వరరావు సతీష్ రెడ్డి, గంటె భాస్కర్, రమణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నవీన్, గణేష్ ,శంకర్ విజయలక్ష్మి, శారద ,మంజుల ,లలితమ్మ, సుధారాణి ,ఉషశ్రీ, కృష్ణవేణి, రాజరత్నం ,ఫణి కుమార్ సి. టి. ఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## మహాలక్ష్మి పథకంలో సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

**ఖమ్మం, (సూర్య బ్యూరో)**

అర్హులైన లబ్ధిదారులకు మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500 లకు గ్యాస్ సిలిండర్ అందించేందుకు లబ్ధిదారుల దరఖాస్తుల సర్వే ప్రక్రియను పొరపాట్లు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం ఖమ్మం అర్బన్ మండలం వైఎస్ఆర్ కాలనీలో కలెక్టర్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సర్వే ప్రక్రియ పట్ల కలెక్టర్ పలు సూచనలు చేశారు. రేషన్ కార్డు, ఆధార్, గ్యాస్ ఏజెన్సీ, గ్యాస్ నెంబర్‌లను డాటా ప్రకారం నమోదు చేసి సరిచూడాలన్నారు. నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావుండకూడదన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఏఇ కుమార్, సర్వే సిబ్బంది తదితరులు ఉన్నారు.



## డి.హెచ్.ఎస్.ఓ కు మెమో జారీ

పామాయిల్ సాగు చేసే రైతులకు పంట దిగుబడి రావటానికి సుమారు 3 నుండి 4 సంవత్సరాలు పడుతుండటంతో రైతుల కష్టాన్ని గుర్తించిన ప్రభుత్వం ఈ నాలుగేళ్ళలో పామాయిల్ తోటలలో అంతర పంటల సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించి వారికి సంవత్సరానికి ఎకరానికి రూ.4200 అందిస్తుంది.కాని అధికారి నిర్లక్ష్యంతో రైతులు సబ్సిడిని అందుకోలేక తీవ్రంగా నష్టపోతున్నారు . ఇటువంటి నిర్లక్ష్యపు అధికారులకు మెమోలతో సరిపెట్టకుండా సస్పెండ్ చేయాలని రైతులు ఉద్యానవన శాఖాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## శిశు గృహం సంరక్షణలో నెలల పాప

జిల్లా సంక్షేమ అధికారిణి సుమ ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ పాపకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 30 రోజులలోగా తగిన సాక్ష్యాధారాలతో నూతన కలెక్టరేట్ లోని జిల్లా సంక్షేమ అధికారిణి, ఖమ్మం ను సంప్రదించాలని ఆమె అన్నారు. లేనిపక్షంలో ఈ పాపని అనాథగా ప్రకటించి, ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం దత్తతకు ఇవ్వబడునని జిల్లా సంక్షేమ అధికారిణి పేర్కొన్నారు. దత్తత పట్ల ఆసక్తి గల వారు http://cara.wcd.gov.inనందు రిజిస్టర్ చేసుకోవచ్చని సంక్షేమ అధికారిణి ఈ సందర్భంగా తెలిపారు.

## సాంఘిక సంక్షేమ గురుకులాలు విద్యార్థుల ప్రతిభకు నిదర్శనం

**– ప్రిన్సిపాల్ వి.బోస్**

ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్



ఫిబ్రవరి 10 ఖమ్మం నగరంలోని పుట్టకోట బొమ్మ కాలేజ్ నందు నిర్వహిస్తున్న తిరుమలాయపాలెం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని ఆంగ్లంలో మాట్లాడుతూ వారి ప్రతిభా పాటవాలను కనపరిచారు ఈ సందర్భంగా ప్రధాన చార్యులు వి. బోస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను విద్యార్థులను ప్రశంసించారు అదేవిధంగా విద్యార్థులను ఒక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నుండి మరొక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు బదిలీ దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలియజేశారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థుల ఇబ్బందుల దృష్ట్యా వారి కోసం నూతన భవన నిర్మాణం కొరకు తప్పకుండా కమిటీ అందరూ కలిసి కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ సమావేశం ఉపాధ్యాయులు వాసు, మురళి, శ్రీనివాస్, త్రివేణి, వేదాంత చారి ల ఆధ్వర్యంలో తల్లితండ్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

## అమ్మాయిల పట్ల వివక్షత వీడాలి

**నల్లగొండ లో జరిగే గర్ల్స్ కన్వెన్షన్ జయప్రదం చేయండి**

ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:–

ముదిగొండ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ స్థానిక ముదిగొండ జూనియర్ కళాశాల నుంచి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల గర్ల్స్ కన్వీనర్ నవ్య ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ గర్ల్స్ సమస్యలపై భవిష్యత కర్తవ్యాలువేదిక కాబోతున్న నల్లగొండ జిల్లా జరిగే ఈ కన్వెన్షన్ ని జయప్రదం చేయాలని విద్యార్థులకు వారు పిలుపుఇచ్చారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమ్మాయిలపై జరుగుతున్న దాడుల్ని అరికట్టాలని అమ్మాయిలు చదువులు రాణించాలి ఉన్నంత శిఖరాలకు చేరాలంటే గర్ల్స్ ఐక్యత ముఖ్యమని అదే గర్ల్స్ కన్వెన్షన్ లో నల్లగొండలో జరుగుతుందని గర్ల్స్ అందరూ ఐక్యంగా పోరాటంలో ముందుకి రావాలి వారు అన్నారు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు స్వాతి, రమ్యశ్రీ భవ్య రజిని నాగమల్లేశ్వరి, ఎస్ఎఫ్ఐ కళాశాల కమిటీ మధు నాయక్ బోడ వెంకట్ అనిల్ మహేష్ శ్రీ చరణ్ తదితరులు పాల్గొన్నారు.




## శాశ్వత పరిష్కారం చేయండి

**– మున్సిపల్ అధికారులకు జిల్లా కాంగ్రెస్ నాయకులు దయానంద్ సూచన**





సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ పట్టణంలోని హనుమాన్ నగర్ ప్లైఓవర్ బ్రిడ్జ్ క్రింద డ్రైనేజీలో బురద పేరుకు పోయి , చెత్త తో మురికి నీరు ఆగిపోయి, బయటకు పోవటానికి సరైన దారి లేక దారుణమైన దుర్వాసన, దోమలు వ్యాపించటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ శనివారం హనుమాన్ నగర్ కాలనీలో పర్యటించి, కాలనీ వాసుల ఇబ్బందులు తెలుసుకున్నారు.అనంతరం మున్సిపల్ కమీషనర్ తో మాట్లాడి తక్షణమే డ్రైనేజీని పూర్తిస్థాయి లో మరమ్మతులు చేసి, శాశ్వతంగా డ్రైనేజి సమస్య పరిష్కారమయ్యేలా చూడాలని సూచించారు.మట్టా వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలరాణి,నరుకుళ్ళ అప్పారావు,ధనుంజయ్,గాదే చెన్నారావు,కమల్ పాషా,మానుకోట ప్రసాద్, సాయి శ్రీను,వెంకటేశ్వరరావు,భరత్,అజయ్,గణేష్ తదితరులున్నారు.

## ఘనంగా 'తుంబూరు' జన్మదిన వేడుకలు



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పొంగులేటి అభిమానుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శాంతి నిలయంలోని మానసిక దివ్యాంగుల మధ్య ఘనంగా నిర్వహించారు. నాయకులు దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు ఉమ్మనేని కృష్ణ మాట్లాడుతూ తంబూరు దయాకర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయు:రారోగ్యాలతో వుండి ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో మరెన్నెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు భూక్య సైదా నాయక్, చిలకా వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు బండి వేంకటేశ్వర్లు, భాగం నాగేశ్వరరావు, చంద్ర వెంకటరావు, తోటకూర వెంకటేశ్వర్లు, గొడుగు కృష్ణ, బోయినపల్లి మురళి, బీరెల్లి కృష్ణ, బీరెల్లి వాసు, బంధం తిరుపతిరావు,చిలక శివ,ఊటుకూరు బాల క్రిష్ణ,జానీ పాషా, కరీం,అద్దంకి శేషగిరి తదితరులు ఉన్నారు.

## కలెక్టర్ ఎమ్మార్వో ఆర్డీవో కి వినతి పత్రం

**ముదిగొండ లో గొల్ల కురుమ సంఘం ఉమ్మడి ఆస్తి**

**ముదిగొండ రెవెన్యూ పరిధి లో సర్వేనెంబర్ 179 భూమి గురించి**



ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:– ముదిగొండ గొల్ల కురుమలు ఉమ్మడి భూమి గాజులు బండసుమారు 17 ఎకరాలు భూమి ఉన్నది. ఆనాడు 42 సంవత్సరాల క్రితం ఆనాడు ఉన్న పట్వారి అందరికీ చేయటం సాధ్యపడదు. మీరు తీర్మానం రాసుకొని చెప్పటముతో 16 మంది పేర్లమెనకి ఎక్కియటం జరిగింది .ముదిగొండ గొల్ల కురుమలు సంఘం పెద్దలు ఉమ్మడిగా తీర్మానం చేశారు. ఆనాటి నుంచి ఆస్తి ఉమ్మడిగా ఉంది. ఒక వర్గం కొంతమంది స్వార్థపరులుగా పట్టాలు కావాలనిమాకే చిందిద్దని కలెక్టర్ చుట్టూ తిరుగుతున్నారు. ఈ విషయాన్ని ముదిగొండ యాదవ సంఘం గమనించి ఇది 120 కుటుంబాలకు చెందాలని కలెక్టర్ ని కలవడం జరిగింది.నాడు ఉమ్మడి ఆస్తి ఒప్పందం ప్రకారంగా మాభూమి మాకు ఇప్పించగలరని ముదిగొండ మండలం ఎమ్మార్వో మరియు ఖమ్మం జిల్లా ఆర్డీవో కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గొల్ల కురుమ కుటుంబ సభ్యులు పుచ్చకాయల పెద్ద గొల్ల భూషయ్య, పుచ్చకాయల నాసరయ్య, అల్లిక శ్రీకాంత్, పుచ్చకాయల రమేష్, పుచ్చకాయల ఉపేంద్రర్ పుచ్చకాయల అప్పాలు (చిన్న) బట్టు ఉపేంద్రర్,బట్టు హనుమంత్, పోనుకుల కోటేష్ యాదవ్, వాగదాని కనకయ్య, రెడ్డబోయిన శీను, పోనుకుల వీరశేఖర్, రెడ్డెబోయిన నాగేశ్వరరావు, రెడ్డబోయిన రామారావు, వాగాదాని బుచ్చమ్మ, వాగదాని భద్రమ్మ, బట్టు రాంబాయి, తదితరులు పాల్గొన్నారు.

## రామనామ జపంతో అయ్యోధ్యకు బయలుదేరిన భక్తులు

కొణిజర్ల సూర్య(మేజర్ న్యూస్)...అయ్యోధ్యలో ఉన్న బాలరాముణ్ణి దర్శించుకోవడం కోసం రామనామ జపంతో జై శ్రీరామ్ జైజై శ్రీరామ్ అంటూ ఒరెత్తించారు.భక్తులను ఉద్దేశించి పురోహితులు భారత్ కుమార్ శర్మ రామాలయంలో మరియు తనికెళ్ల శివాలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి మహిళలకు పసుపు కుంకుమ అందించి తీర్ధ ప్రసాధమందించారు.రాముణ్ణి చూసేందుకు వెళ్లే భక్తుల సౌకర్యర్థం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన శ్రీ రామ దర్శన్ అభియాన్ ద్వారా తక్కువ ఖర్చుతో ఏర్పాటుచేసిన రైలు ప్రయాణ అవకాశాన్ని మండలంలోని కొణిజర్ల,తనికెళ్ల,పలుగ్రామలనుండి సుమారు 350 మంది సద్వినియోగం చేసుకుంటున్నారు.బండారు.నరేష్,తుప్పతి.మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముందుగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామ నామ స్మరణతో భజనలు చేస్తూ,కీర్తనలు పాడుతూ అయ్యోధ్య రాముని దర్శనం కోసం వూరేగింపుగా వెళ్లారు.ఈకార్యక్రమంలో తుప్పతి.నరేష్,చింతల.మల్లికార్జున్ రావు,ధరగయ్య, కవిడ. ఆదినారాయణ ,శ్రీ గురుదత్తా భజన బృందం సభ్యులు పాల్గొన్నారు.



# క్రీడా సంబురాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతాయి

**– జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కొండపల్లి శ్రీరామ్.**

**– ఆకట్టుకున్న స్మార్ట్ కిడ్జ్ విద్యార్థుల నృత్యాలు.**

ఖమ్మం, సూర్య ఎడ్యుకేషన్ ఫిబ్రవరి 10, క్రీడా సంబురాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపి నిత్యం చురుకుగా ఉంచుతాయని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కొండపల్లి శ్రీరామ్ తెలిపారు. స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల క్రీడా ప్రాంగణంలో శనివారం స్మార్ట్ కిడ్జ్ పాఠశాల క్రీడా సంబురాల బహుమతి ప్రధానోత్సవ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీరామ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో చురుకుగా ఉండడానికి క్రీడలు దోహదపడుతున్నాయని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహించాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుకే పరిమితం చేయకుండా క్రీడా, సాంస్కృతిక అంశాల్లోనూ ప్రోత్సహించాలని తెలియజేశారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ప్రతి సంవత్సరం స్పోర్ట్స్ మీట్ పెట్టి క్రీడల్లో ప్రోత్సహించడం అభినందనీయమని శ్రీరామ్ పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ విద్యార్థులను చదువుకే పరిమితం చేయకుండా వారిలోని జిజ్ఞాసను పెంచేందుకు క్రీడా, సాంస్కృతిక, వైజ్ఞానిక, అంశాల్లో తర్ఫీదీస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య , ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సభా అనంతరం క్రీడా పోటీల్లో విజేతలకు ముఖ్య అతిథి కొండపల్లి శ్రీరామ్ బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి.

# క్రీడా సంబురాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతాయి

**– జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కొండపల్లి శ్రీరామ్.**

**– ఆకట్టుకున్న స్మార్ట్ కిడ్జ్ విద్యార్థుల నృత్యాలు.**

ఖమ్మం, సూర్య ఎడ్యుకేషన్ ఫిబ్రవరి 10, క్రీడా సంబురాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపి నిత్యం చురుకుగా ఉంచుతాయని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కొండపల్లి శ్రీరామ్ తెలిపారు. స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల క్రీడా ప్రాంగణంలో శనివారం స్మార్ట్ కిడ్జ్ పాఠశాల క్రీడా సంబురాల బహుమతి ప్రధానోత్సవ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీరామ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో చురుకుగా ఉండడానికి క్రీడలు దోహదపడుతున్నాయని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహించాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుకే పరిమితం చేయకుండా క్రీడా, సాంస్కృతిక అంశాల్లోనూ ప్రోత్సహించాలని తెలియజేశారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ప్రతి సంవత్సరం స్పోర్ట్స్ మీట్ పెట్టి క్రీడల్లో ప్రోత్సహించడం అభినందనీయమని శ్రీరామ్ పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ విద్యార్థులను చదువుకే పరిమితం చేయకుండా వారిలోని జిజ్ఞాసను







పెంచేందుకు క్రీడా, సాంస్కృతిక, వైజ్ఞానిక, అంశాల్లో తర్ఫీదీస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య , ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సభా అనంతరం క్రీడా పోటీల్లో విజేతలకు ముఖ్య అతిథి కొండపల్లి శ్రీరామ్ బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి.

# అయోధ్యకు ప్రత్యేక రైల్ లో బయలుదేరిన రామ భక్తులు





**జండా ఊపి ప్రారంభించిన బి.జే.పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి**

**– పెవిలిన్ గ్రౌండ్ నుంచి రైల్వే స్టేషన్ కు భారీ ర్యాలీ**

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):ఖమ్మం పార్లమెంట్ నుండి అయోధ్యకి బయలుదేరి వెళ్ళు ఆప్త ఎక్స్ప్రెస్ ను బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో రామభక్తులు అందరూ పెవిలియన్ గ్రౌండ్ నుండి ర్యాలీగా బయలుదేరి రైల్వే స్టేషన్ చేరుకోవటం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ 500 సంవత్సరాల నాటి కళ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో నెరవేరిందని, ఖమ్మం పార్లమెంటు నుండి పెద్ద ఎత్తున రామభక్తులు బయలుదేరి వెళ్లడం శుభపరిణామం అని , ఆప్త ఎక్స్ప్రెస్ ను భారత ప్రభుత్వం రైల్వే శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం నుండి అయోధ్యకు శనివారం స్పెషల్ ట్రైన్ కేటాయించడం దానిని ఖమ్మంలో ప్రారంభించే అవకాశం దొరకటం అదృష్టంగా భావిస్తున్నానని గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు, తాండ్ర వినోద రావు, నున్న రవికుమార్, చావా కిరణ్, మంద సరస్వతి, అల్లిక అంజయ్య, గడీల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## అందరూ దైవ సమనులే



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..సమాజ సేవలో మంచి పనిచేసే వారు,పాప విమోచన కలిగినవారు ప్రతి ఒక్కరు ఏసుప్రభు వద్ద అంతా సమనులేనని ఫాదర్ బట్టు.ఏసు అన్నారు.మండలంలోని పెద్దమునగాల గ్రామంలో నెలకొన్న ఏసు తిరుహృదయా లూర్దూమాత గృహ మొదటి వార్షికోత్సవం కార్యక్రమం శనివారం గణంగా నిర్వహించారు.ఫాస్టేట్ పాథర్ బట్టు చర్చి,లూర్థుమాత గృహం యందు పరిశుద్ధ దివ్యబలిపూజను నిర్వహించారు.అనంతరం గ్రామంలోని అభేత్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేథ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు తాత. సుధాకర్ రావుని యూత్,గ్రామ లోని సంఘం పెద్దలు శాలువలు కప్పి సన్మానించారు. తడికమల్ల.భస్వయ్య,తిరుపతి రావు, అరేశ్, సంసాన్,ఏసు,దుబాయ్,సైదులు,నవీన్,రాంబాబు,నవీన్ పాల్గొన్నారు.

## పేద మధ్యతరగతి ప్రజల బడ్జెట్

**మడిపల్లి భాస్కర్ గౌడ్.**



చింతకాని సూర్య మేజర్ న్యూస్:–మూడోవ శాసనసభలో తెలంగాణ రాష ఉప ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేదల సంక్షేమం మధ్య తరగతి ప్రజల ఆశలు తీర్చే బడ్జెట్ అని కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు అమలకు కూడా బడ్జెట్ లో 50,000 కోట్ల పైగా బడ్జెట్ లో కేటాయింపులు చేయటం ఆనందకరం అనీ తెలిపారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ల ప్రగతి కోసం సుమారు 70,000 కోట్ల బడ్జెట్ లో కేటాయింపులు చేయటం అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి బలహీన వర్గాల ప్రజల కోసం ఎంత కృషి చేస్తుందో అర్థం అయింది అనీ భట్టి విక్రమార్క అదిలాబాద్ నుండి ఖమ్మం వరకు చేసిన పాదయాత్ర ద్వారా తెలుసుకున్న ప్రజల కష్టాలు తీర్చటానికి బడ్జెట్ లో ఈ ప్రభుత్వం నిధులు మంజూరు చేశారు అని దిని ద్వారా మల్లు భట్టి విక్రమార్క ప్రజల పక్షాన నిలబడి పోరాడి వారి జీవితాలు ను సంతోషంగా చూడాలి అనే విధానం ఏంటో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు అని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించే విధంగా ఈ బడ్జెట్ ను రూపొందించిన మల్లు భట్టి విక్రమార్కకి ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు

## 13న చలో నల్లగొండ పోస్టర్ ఆవిష్కరించిన సండ్ర



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వ ద్వంద విధానాలను ఎండగట్టి, నీటి హక్కులను కాపాడుకునేందుకు బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఈ నెల 13న నల్లగొండలో తలపెట్టిన భారీ బహిరంగ సభ పోస్టర్ లను మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర వెంకటవీరయ్య శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలకు సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ హక్కుల కోసం పోరాడుతున్న కెసిఆర్ కి మద్దతుగా నిలవాలన్నారు. రాష్ట్రాలకు నీటిపై పూర్తి హక్కు ఉంటే రైతాంగానికి మేలు జరుగుతుందని, కేంద్రానికి నీటి హక్కులు అప్పజెప్పితే నీటి కోసం కేంద్రం వైపు చూడాలని, రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనాన్ని ఎండగట్టేందుకు కేసీఆర్ చేపట్టిన నల్గొండ సభకు ప్రతి ఒక్కరు హాజరవ్వాలని సండ్ర కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, దొడ్డా శంకర్ రావు,శ్రీను,అయూబ్ పాషా,రఫీ,వాసిరెడ్డి శ్రీనివాస రెడ్డి,పవన్,మదు తదితరులున్నారు.

# విద్యా మహాసభలను జయప్రదం చేయండి - టిపిటిఎఫ్



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రోజులపాటు ఖమ్మంలోని నయాబజార్ పాఠశాల ఆవరణలో జరిగే రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు,మేధావులు, సామాజికవేత్తలు,విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.హరిలాల్ నాయక్ శని వారము కోరారు. కోయగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు.మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,విశిష్ట అతిథులుగా రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సీతక్క,అతిధులుగా ప్రొఫెసర్ జగన్మోహన్ సింగ్,ప్రొఫెసర్ జి.హరగోపాల్,బుర్రా వెంకటేశం,ఏ.శ్రీదేవసేన,వక్తలుగా బుర్రా రమేష్,ఏ.నరసింహారెడ్డి ప్రొఫెసర్ సి.కాశీం, ప్రొఫెసర్ కోదండరాం, ఎన్.వేణుగోపాల్, చందనా చక్రవర్తి, పి.ప్రసాద్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ విద్యా మహాసభలకు హాజరైన ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం ఓడి సౌకర్యం కల్పించిందని కావున ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి బి.శ్రీనివాస్, ఎం.శారద, జిల్లా కౌన్సిలర్ ఈ.ముత్తయ్య, కార్యకర్తలు టి.శ్రీనివాసరావు జి.రవికుమార్, శ్రీదేవి పాల్గొన్నారు.

## విలీన మహాసభను జయప్రదం చేయండి



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – మార్చి.3, 4,5 తేదీలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్. ప్రజాపందా. యూనిటీ మహాసభ , బహిరంగ సభ ఖమ్మం పట్టణంలో జరుగే మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ టేకులపల్లి మండల కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మాచారి కోరారు. శనివారం మహాసభల గోడ పోస్టర్లను మండల కేంద్రం టేకులపల్లి లో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించినట్లుతెలిపారు.దేశ ప్రయోజనాల కోసం మూడు విప్లవ పార్టీలు ఐక్యత సందర్భంగా నిర్వహిస్తున్న ఈ సభలకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ మండల కమిటీ విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఐఎఫ్టియు జిల్లా నాయకులు జరుపుల. సుందర్ ,పార్టీ మండల నాయకులు. బానోతు లింగ, భూక్య పంతులు, ఏనుటి నాగయ్య, ఆటో లారీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు. లాకావత్ నరేష్ ,కార్యదర్శి గూగులోత్. మదర్ , కార్యకర్తలు. మూడు రాము,రమేష్,అశోక్ ,రాజేష్ ,మల్లేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న రావడం హర్షనీయం

**–బిజెపి జిల్లా అధ్యక్షులు కే వి రంగకిరణ్**



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) – తెలంగాణ ముద్దుబిడ్డ, బహుభాషా కోవిదుడు, దేశ ఆర్థిక సంస్కరణలకు పునాదివేసిన స్వర్గీయ భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న అవార్డు ను ప్రకటించడం పట్ల భద్రాద్రి కొత్తగూడెం బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారత ప్రధానిగా పివి నరసింహారావు ఎంతో సేవ చేశారని , వారి సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఆయనను భారతరత్న అవార్డుకు ఎంపిక చేయడం పట్ల ప్రధాని నరేంద్ర మోడీకి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు . తెలంగాణ ప్రాంతానికి చెందిన పీవీ నరసింహారావుకు భారతరత్న అవార్డు రావడం యావత్ తెలుగు ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామన్నారు. అదేవిధంగా మాజీ ప్రధాని చరణ్ సింగ్ కు , వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ కు భారతరత్న ప్రకటించడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ ముగ్గురు దేశంలోనే అత్యుత్తమమైన భారతరత్న అవార్డుకు అర్హులని తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాసరావు,స్టేట్ కౌన్సిల్ మెంబెర్ పైడిపాటి రవీందర్, ,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కొమ్ము వంశీ,పట్టణ ప్రధాన కార్యదర్శి అధిమొల రాములు, , మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు యండి సలీం, అఖిల్, ప్రదీప్ రెడ్డి, రాజేష్ రెడ్డి, సాయి వికాస్, నికిల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రధానోపాధ్యాయురాలు




లక్ష్మీదేవిపల్లి సూర్య (మేజర్ న్యూస్)–శనివారం శ్రీ రామాచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తొలిమెట్టు పిల్లల కోసం ఎన్ఎస్ఎస్ వాలెంటీర్ లకు బ్యాడ్జీలు, పుస్తకాలను కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి కె. హవిలా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు ప్రతి శనివారం తమ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలకు వెళ్లి చదువులో వెనుకబడిన విద్యార్థులకు విద్యను బోధిస్తున్న వాలంటీర్లందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ వెంకటేశ్వర చారి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఇంగ్లీష్, మాథ్స్, సైన్స్ సబ్జెక్టుల్లో ప్రావీణ్యం పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా డిగ్రీ కళాశాల పిల్లలకు ప్రాథమిక పాఠశాల పిల్లలకు సత్సంబంధాలు ఏర్పడడం వలన వెనుకబడిన విద్యార్థులకు పాఠ్యాంశాల సందేహాలను సులభతరంగా పరిష్కరించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ. వెంకటేశ్వర్లు, పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పూర్ణచంద్, విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానస వికాస్ స్కూల్ వ్యవసాయ క్షేత్ర పర్యటన



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)– పట్టణాపరిధిలో గల ప్రగతి నగర్ లోని మానస వికాస్ స్కూల్ పిల్లలతో వ్యవసాయ క్షేత్ర పర్యటన నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా సేంద్రీయ వ్యవసాయం లో డాక్టరేట్ పొందిన గొట్టిపాటి వెంకటేశ్వర్లు సేంద్రీయ పద్ధతిలో పంటలు సాగు చేసుకోవాలని, హానికరక ఎరువులు ఉపయోగించకుండా కంపోస్ట్ ఎరువులు ఉపయోగించాలని క్షుణ్ణంగా విద్యార్థులకు వివరించడం జరిగింది. అలాగే వారి వ్యవసాయ క్షేత్రంలో జరుగుతున్న వ్యవసాయ పద్ధతులు చూపిస్తూ వాటి గురించి వివరించారు. విద్యార్థినీ,విద్యార్థులు ఉత్సాహంగా పొలాల్లోకి దిగి సేంద్రీయ వ్యవసాయం గురించి తెలుసుకున్నారు. స్కూల్ కరెస్పాండంట్ గోగినేని కవిత మేడం మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా బుద్దులతో పాటు ఇటువంటి విషయాలు తెలియజేస్తూ ఉండటం వల్ల పిల్లలలో కొత్త ఉత్సాహం నింపగలుగుతామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కో కరెస్పాండంట్ భార్గవ్ కుమార్, ప్రిన్సిపల్ శ్రీవాణి, ఫర్జానా, రమాదేవి,దుర్గ,ఇందిర, గేసియ,అనూష, అపర్ణ, సాయి నవీన, సౌమ్య, దేవిక, హుస్సేన్, సురేష్, సతీష్, శిరీష, రేష్మ,కవిత, ఇతర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## బోడు గ్రామం లో ట్రాక్టర్ల ర్యాలీ- ఏఐకెఎంఎస్




టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలనిటేకులపల్లి మండలంలోనిబోడు గ్రామం లో ట్రాక్టర్లతో భారీ ర్యాలీ ఏఐకేఎంఎస్ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఎట్టి నరసింహారావు అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తుపాకుల. నాగేశ్వరరావు మాట్లాడారు .కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, గత పది సంవత్సరాలుగా కార్మికులకు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ,కార్మిక వర్గం దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని, దీనితో కార్మిక హక్కులు కాలరాయబడుతున్నాయని వారన్నారు. కార్మికులు, మేధావులు రైతులు ప్రశ్నించే తత్వం లేకుండా చట్ట సవరణలు చేసి ఎన్ఐఏ దాడులతో అందరినీ అణచివేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు ,అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు రామచంద్ర, మేకల వినోద్ ,ముడిగ నరసింహారావు, రమేష్, సురేందర్, స్వామి, లక్ష్మయ్య, రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపతి గౌడ్ ను సన్మానించిన ఏజీ శివప్రసాద్

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–ఇటీవల జరిగిన సింగరేణి అధికారుల సంఘం (సీఎం ఓఏఐ) ఎన్నికలలో సింగరేణి బ్రాంచ్ (బిఈసి) అధ్యక్షులుగా ఎనికైన లక్ష్మీపతి గౌడ్ ను ఇల్లందు ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు ఏజి. శివప్రసాద్ నాయకత్వంలో ఘనంగా సన్మానించారు. మణుగూరు లో జరిగిన ఈ సన్మాన సభ అనంతరం ఇల్లందు ఏరియా అధికారులకున్న పలు సమస్యలను లక్ష్మీపతి దృష్టికి తీసుకువెళ్లి, వీలైనంత తొందరగా పరిష్కరించాలని శివ ప్రసాద్ బృందం కొరారు. అనంతరం ఆయన స్పందించి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానని తెలియజేస్తూ, నూతనంగా ఎన్నికైన ఇల్లందు అధికారుల సంఘ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. అందరం కలిసి అధికారుల సమస్యల పరిష్కారానికి కృషిచేసి సింగరేణి అధికారాలు మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా అధికారుల సంఘం వైస్ ప్రెసిడెంట్ అమ్.చిన్నయ్య, కార్యదర్శి కె. శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బి. నాగేశ్వరరావు, పీకే ఓసి మణుగూరు ఏరియా అధికారులు వీరభద్రం (ప్రాజెక్ట్ ఇంజనీర్),రాంబాబు(మేనేజర్), లింగ బాబు(సేఫ్టీ ఆఫీసర్), మదర్ సాహెబ్ (పర్సనల్ ఆఫీసర్), శ్రీనివాస్ (సర్వే ఆఫీసర్) తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయండి



**-సిఐటియు జిల్ల అధ్యక్షులు కె బ్రహ్మాచారి**

బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)- ఈ నెల 16న జరగనున్న భారత బందును విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కొల గాని బ్రహ్మాచారి అన్నారు.సిఐటియు బుర్గంపాడు మండల జనరల్ బాడి సమావేశం శనివారం సారపాక కార్యాలయంలో మండల జెనరల్ సెక్రటరి షెక్ పాషా , కన్వెనర్ తిరుపతయ్య అద్యక్షతన జరిగింది .ఈ సమావేశానికి హాజరై మాట్లాడుతూ కేంద్ర బి జె పి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక ,మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ భారత ట్రేడ్ యూనియన్లు ,సంయుక్త కిసాన్ మోర్చా ఈ నెల 16 న భారత్ బంద్ ,కార్మికుల సమ్మె కు పిలుపు నిచ్చాయని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కూడా బంద్ ను జయప్రదం చేయా లని ఆయన అన్నారు.ఉపాది హామీ పధకాన్ని బలోపేతం చేసి రోజు కూలీ రూ.600 ఇవ్వాల ని ,స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన అన్నారు 4 లెబర్ కోడ్లను , ఎన్ఐపి చట్టం, విద్యుత్ సవరణ బిల్లు ను రద్దుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. అసంఘటితరంగ కార్మికులకు సామాజిక భద్రత పతకాన్ని ప్రవేశపెట్టాలని ఆయన పేర్కొన్నారు. మందుగా శుక్రవారం అనారోగ్య కారణంతో అశువులుబాసిన ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు , పగిడేరు మాజి సర్పంచి , ఎంపీటీసి , స్వర్గీయ కుంజా కృష్ణ కుమారి చిత్రపతానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఆటో యూనియన్ సభ్యులు గుంటక కృష్ణ దారుగా, భవన నిర్మాణ కార్మికులు వెంక టేశ్వర్లు , హమాలీలు నాగేశ్వరరావు, శ్రీను, ఆశాలు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్






భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- వాహనాల నెంబర్ ప్లేట్లు సరిగా లేని వాహనదారులపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం భద్రాచలం ఎంవిఐ తిరుపతితో కలిసి బ్రిడ్జి సెంటర్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల నేపథ్యంలో వాహనదారులకు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భద్రాచలం పట్టణ ఎస్ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ వాహనదారులు వాహనాల నెంబర్లు ట్యాంపరింగ్ చేస్తున్నారన్నారని, అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నెంబర్ ప్లేట్లు ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత వాహనదారులపైన ఉందన్నారు. నెంబర్ ప్లేట్ లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ధ్రువీకరణ పత్రాలు , డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనదారులపై కఠినమైన చర్యలు తీసుకొని వారిని బాధ్యులుగా చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి ఇన్సూరెన్స్ లేని, నిబంధనల ప్రకారం నెంబర్ ప్లేట్ లేని, వాహనాలపై కేసులు నమోదు చేశారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి , మైనర్లకు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడంలాంటి వాహనాలపై కేసులు నమోదు చేస్తామన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ తమ వాహనాలను నడపాలని, సిగ్నల్ జంప్, జీబ్రా లైన్ ముందే తమ వాహనాలను ఆపాలని సూచించారు. ప్రతిరోజూ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని ప్రతిఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, వాహనదారులు పాల్గొన్నారు.

## వికెడివిఎస్ రాజు కళాశాలల ఫెయిర్‌వెల్ వేడుకలు





**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

అశ్వారావుపేట, సూర్య, (మేజర్‌న్యూస్)-అశ్వారవుపేట పట్టణంలో గల వికెడివిఎస్ రాజు జూనియర్ కళాశాలలో ఫెయిర్‌వెల్ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి అధ్యాపకులు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా పరీక్షల కోసం ఏవిధంగా సన్నద్ధం కావాలి, పరీక్ష సమయంలో ఎలా ప్రవర్తించాలి, భవిష్యత్తు లో జరిగే పోటీ పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి, జీవితంలో ప్రతికూల పరిస్థితుల్లో ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై సూచనలు చేశారు. ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి శేషుబాబు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ విధానాన్ని పరిశీలించిన ఆర్డీవో

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలలో భాగంగా గత రెండు రోజులుగా మహాలక్ష్మి గ్యాస్ ఆన్లైన్ విధానాన్ని శనివారం కొత్తగూడెం రెవిన్యూ డివిజనల్ అధికారి ఆర్ శిరీష మండల కేంద్రంలో సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆన్లైన్ పారదర్శకంగా నిర్వహించాలని అర్హులైన లబ్ధిదారులందరికీ మహాలక్ష్మి పథకం ద్వారా గ్యాస్ అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రంగా, మండల పంచాయతీ అధికారి హాజరత్ వలి, ఆర్ఐ నాగేశ్వరరావు, గుండాల గ్రామ పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం..



లక్ష్మీదేవిపల్లి సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని లక్ష్మి దేవిపల్లి హమాలీ కాలనీలో నివాసం ఉండే కారింగుల రాజు(33), ఆటో నడుపుతూ జీవనం సాగించే వాడు, ఇటీవల పని ఒత్తిడి వలన గుండె పోటు వచ్చి హాఠాన్మరణం చెందారు. రాజు భార్య ఉష (28) ప్రస్తుతం ఇద్దరు ఆడపిల్లలు వర్షిత (11), హరిణి (9) లను పట్టుకుని కాలనీలో ఉంటున్నారు. రాజు మరణం తో పిల్లల భవిష్యత్ ఆగమ్యగోచరం అవుతుందని విషయం తెలుసుకున్న %వీజ్మూాా% మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ - మెపా డోనర్స్ సహకారంతో 57 వేల రూపాయలను జమ చేసి, పిల్లల పేర పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి, ఆ పాస్ బుక్ ను శుక్రవారం రాత్రి లక్ష్మి దేవిపల్లి లోని హమాలీ కాలనీ లో ఉంటున్న రాజు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇంటి పెద్ద దిక్కు రాజు మరణంతో బాధపడుతున్న ఉష బాధను చూసి, రాజు, ఉష ల కూతుళ్లకు భవిష్యత్ లో చదువు పరంగా ఎలాంటి సహకారం అయిన %వీజ్మూాా% మెపా తరుపున సహాయం చేస్తాం అని, గత 4 సం లుగా ముదిరాజ్ నిరుపేద పిల్లల విద్య, ఉద్యోగాల నిమిత్తం డొనేషన్స్ చేస్తున్నాం అని, భవిష్యత్ లో అందరి సహకారం తో మరిన్ని సేవా కార్యక్రమాలను చేస్తాం అని ఆయన అన్నారు. అనంతరం మెపా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు నాయిని రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఎవరికి ఏ ఆపద వచ్చిన మెపా ఎల్లవేళలా అందుబాటులో ఉంటుంది అని అన్నారు. అనంతరం రాజు బార్య ఉష మాట్లాడుతూ ఈ సహాయం చేసిన మెపా దాతలు అందరికీ రుణపడి ఉంటాం అని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర నాయకులు నీరటి రాజు, దండు చిరంజీవి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేష్, జిల్లా మహిళా కార్యదర్శి గొలుసు స్వప్న, నవీన్, పెంద్యాల కృష్ణ, చెలకల పెళ్లి శివ, ఈర్ల రమేష్, చెలక పెళ్లి వీరస్వామి, రజిత, సుధ, బోందమ్మ, రమ, లక్ష్మి, రాజు తల్లిదండ్రులు సమ్మయ్య - కౌసల్య, కార్తిక్, గౌతమి, సైద, లక్ష్మి,సుజాత ముదిరాజ్ లు పాల్గొన్నారు.

## జాతీయ ఐక్యతా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

అశ్వారావుపేట, సూర్య, (మేజర్‌న్యూస్)- మార్చి 3,4,5 తేదీల్లో ఖమ్మంలో జరిగే మూడు విప్లవ పార్టీల ఐక్యతా మహాసభ, బహిరంగ సభలకు సంబంధించిన గోడపత్రికలను శనివారం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ అనంతరం ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ నేడు భారతదేశంలో ఫాసిస్టు ప్రమాదం పెరుగుతుందని ఈ తరుణంలో విప్లవ కారులంతా ఐక్యంగా పోరాడాలని అన్నారు. ఈ క్రమంలో జరుగుతున్న మూడు విప్లవ పార్టీల ఐక్యతా మహాసభకు, బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు ప్రచారం, నిర్మాణం, ఫండ్స్ సేకరణలో కృషిని కొనసాగించాలని అలాగే మార్చి - మూడు న ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు మన అశ్వారావుపేట మండలం నుండి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ - మాస్ లైన్( ప్రజాపంథా) జిల్లా నాయకుడు కంగాల కల్లయ్య, మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, కన్నాయిగూడెం సర్పంచ్ గొంది లక్ష్మణ్ రావు, రైతు సంఘం జిల్లా నాయకుడు కంగాల కన్నయ్య, అరుణోదయ మండల నాయకుడు కంగాల చిన్న వంగరావు తదితరులు పాల్గొన్నారు.



## బ్రిలియంట్ జూనియర్ కళాశాలలో ప్రయోగశాలలు ప్రారంభం



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)–సారపాకలోని బ్రిలియంట్ జూనియర్ కళాశాలలో ప్రయోగశాలలను విద్యాసంస్థల చైర్మన్ బీఎస్ఆర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయోగాలు జీవితంలో ఉన్నత శిఖరాలను చేర్చేలా విద్యార్థులను ప్రేరేపిస్తాయని, ఈ ప్రయోగాలు విద్యార్థులకు సోపానాలుగా మారతాయన్నారు. విద్యార్థుల సౌకర్యం కోసం ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ ప్రయోగశాలలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ప్రయోగశాలను సద్వినియోగం చేసుకుని ప్రయోగ పరీక్షల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నార

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మృతి..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆర్యవైశ్య నాయకులు గొళ్ళ ముత్తయ్య (74) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన శనివారం ఇంటి వద్ద తుది శ్వాస విడిచారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నాటినుండి క్రియాశీలక సభ్యునిగా పనిచేస్తూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశారు. మృతున్ని పలువురు సందర్శించి నివాళు లర్పించారు. పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అనారోగ్యంతో పగిడేరు ఎంపిటిసి మృతి

**– నివాళులర్పించిన ఎమ్మెల్యే సతీమణి పాయం ప్రమీల**

మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) – మణుగూరు మండలం పగిడేరు ఎంపిటిసి, సిపియం పార్టీ నాయకురాలు కుంజా కృష్ణకుమారి అనారోగ్యంతో శనివారం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సతీమణి పాయం ప్రమీల పగిడేరు గ్రామం వెళ్లి పూలు, పూలదండ వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చరు. ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపూడి కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షులు పిరినాకిని నవీన్, పట్టణ నాయకుడు శివ, కాంగ్రెస్ నాయకులు దొబ్బల వెంకటప్పయ్య, కుడితిపూడి కోటేశ్వరరావు, నామ వెంకటేశ్వరరావు, సమితి సింగారం, తాజా మాజీ సర్పంచ్ బచ్చల భారతి, గాండ్ల సురేష్, బోడ. శ్రీను, త్రిమూర్తులు, అబ్దుల్ తదితరులు నివాళు లర్పించారు.



## కుంజ ఎర్రన్న ఆశయా సాధనకై కృషి చేద్దాం.

**– మాస్ లైన్ (ప్రజాపందా) రాష్ట్ర నేతలు చంద్ర, నాయుని**



గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) – సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మరన్ లంక గ్రామంలో అమరుడు కుంజ ఎర్రన్న సంతాప సభ ఆ పార్టీ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య అధ్యక్షతన జరిగింది. సభా ప్రారంభంలో ఎర్రన్న ఆశయాలను కొనసాగిస్తామని రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ జోహార్లు అర్పించారు. ఈ సభలో పార్టీ నేతలు చంద్ర అరుణ, నాయుని రాజు, మాచర్ల సత్యంలు మాట్లాడుతూ కుంజ ఎర్రన్న చిన్ననాటి నుండే విప్లవ పార్టీ సిపిఐ (ఎంఎల్) ప్రజాపందాతో అనుబంధం కలిగిన వ్యక్తియని, చనిపోయే నాటికి ప్రజాపంథా గ్రామ కమిటీ సభ్యులుగా కొనసాగారని, చీకటి రోజుల్లో ఎమర్జెన్సీ కాలంలో కూడా నిర్బంధాన్ని లెక్కచేయకుండా విప్లవ పార్టీ పక్షాన నిలబడ్డాడని కొనియాడారు. విప్లవోద్యమంలో ఎంతోమంది రహస్య నాయకులతో తన సహచర్యం కలిగిన గొప్ప నాయకుడని అన్నారు. కామ్రేడ్ ఎర్రన్న నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసే వారికి అండగా నిలబడి ప్రోత్సహించే వ్యక్తి అని, కామ్రేడ్ ఎర్రన్న తుది శ్వాస విడిచే వరకు ఆదర్శవంతమైన జీవితం గడిపారని, ఆయన మరణం విప్లవోద్యమానికి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపంథా)కు తీరనిలోటని అన్నారు. కామ్రేడ్ ఎర్రన్నకు సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్( ప్రజా పంథా)వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిస్తూ, బంధుమిత్రులకు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేస్తుందన్నారు. భారత విప్లవోద్యమ బలోపేతానికి మూడు కమ్యూనిస్టు పార్టీలు ఐక్యమవుతున్న సందర్భంగా ఖమ్మం నగరంలో జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సంతాప సభలో గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, గుండాల సర్పంచ్ కోరం సీతారాములు, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు పూనెం శీను ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్( ప్రజాపంథా) ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర బిచ్చా, పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్, ఆ పార్టీ నేతలు గొగ్గెల వెంకటేశ్వర్లు, ఏడుల రామనాథం, ఈసం చంద్రయ్య, మోకాల ఆజాద్, పూనెం లక్ష్మయ్య, పూనెం మంగయ్య, తెల్లం రాజు, ఈసం కృష్ణ, సనప కుమారు, కోడూరి జగన్, దుగ్గి రాంబాబు, ఈసం సింగన్న, కల్తీ రామన్న, సనప కిశెందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు డబల్ బెడ్ రూములు ఇవ్వాలి

**– దళిత మహానాడు పుట్టు రవి...**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ పేద ప్రజలకు డబల్ బెడ్ రూములు వెంటనే ఇవ్వాలని స్థానిక అంబేద్కర్ సెంటర్లో జరిగిన సమావేశంలో పుట్టు రవి అన్నారు. అయన మాట్లడుతూ ఇంకా అంటరానితనం పేదరికం కొనసాగుతుందని రాష్ట్రంలో పేదవాడు ఉండడానికి రెండు సెంట్లు జాగా లేక ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం ప్రవేశపెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పేదలకు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అద్దె ఇళ్లల్లో పేద ప్రజలు మగ్గుతున్నారని వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని స్వతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా గాని పేదవాడి సొంత ఇంటి కలలు నెరవేరలేదని ఇకనైనా ప్రభుత్వం స్పందించి వారికి డబుల్ బెడ్ రూములు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## స్లీపర్ క్లాస్ బస్సులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు

**– ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) – మణుగూరు మండలానికి ప్రభుత్వం నూతనంగా రెండు స్లీపర్ క్లాస్ బస్సులను మంజూరు చేసిందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పినపాక నియోజకవర్గ ప్రజలు నిత్యం సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేస్తుండటంతో ప్రజల సౌకర్యార్థం నూతన బస్సులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించిన ప్రభుత్వం రెండు నూతన స్లీపర్ క్లాస్ బస్సులను మంజూరు చేసిందని వారు తెలిపారు. నూతన బస్సులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలి



**– సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్( ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర నాయకత్వంలో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం నాయక్ కు శనివారం నాడు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్, ఎస్‌సిసి డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి రాసుద్దీన్, ఏ కృష్ణ ఐ ఎఫ్ టి యు అధ్యక్షులు మాట్లాడుతూ, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలి. వారి సంక్షేమానికి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టి యు ఆధ్వర్యంలో శనివారం నాడు హైదరాబాద్ సింగరేణి భవన్ లో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం నాయక్ కు కలిసి వినతి పత్రం అందజేశారు. సింగరేణి వ్యాప్తంగా వివిధ గంగాల్లో డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు. ప్రైవేటు వాహన డ్రైవర్లకు, ఓబి వర్కర్లకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని 10 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఈనాటికి హై పవర్ కమిటీ వేతనాలు సింగరేణిలో అమలు కాకపోవటం వల్ల ఆవేదన వ్యక్తం చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు అదే విషయాన్ని సింగరేణి ఎండితో చర్చించారు సింగరేణి లాభాలలో ప్రధాన పాత్ర పోషిస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమానికి సింగరేణి కృషి చేయకపోవడం బాధాకరమని ఈ సందర్భంగా వారికున్న అసంతృప్తి నీ ఆయన ముందు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టు యు నాయకులు కొండపల్లి శ్రీనివాస్, ఆంగోత్ మంగీలాల్, యు శివరామకృష్ణ, ఎం కృష్ణ, పి మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ మాజీ నాయకుని ఆత్మహత్యాయత్నం

**– యూనియన్ నుండి బహిష్కరణ వేడుపడడంతో మనస్థాపన చెందిన లింగాల**

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)**



ఐ ఎన్ టి వి సి మాజీ నేత లింగాల జగన్నాథం శనివారం రాత్రి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. మొన్నటి వరకు ఇల్లందు బ్రాంచ్ ఉపాధ్యక్షుడిగా కొనసాగిన జగన్నాథం ను తప్పించి జే వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి వైస్ ప్రెసిడెంట్ పదవిని ఇచ్చారు. పదవిపోయిందన్న బాధతో జగన్నాథం సెంట్రల్ కమిటీ నాయకుల పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను యూనియన్ నుంచి బహిష్కరిస్తున్నట్లు క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు కొంపల్లి సమ్మయ్య ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మనస్థాపన చెందిన జగన్నాథం శనివారం రాత్రి షుగర్ టాబ్లెట్లను అధికంగా మింగటంతో కోమాల్లోకి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు ఇల్లందులోని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రికి తరలించారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట టోకరా

**-జి.హెచ్.ఎం.సి కార్మికుల వద్ద 16లక్షలు వసూళ్ళు**
**-నిందితులను అదుపులోకి తీసుకున్న క్రైమ్ బ్రాంచ్ పోలీసులు?**



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పిస్తానని, హైదరాబాద్ జి.హెచ్.ఎం.సి లో విధులు నిర్వహించే పలువురు కార్మికుల వద్ద సుమారు 16లక్షలు కాజేసి, తప్పించుకుని తురుగుతున్న ఆరోపణలతో కొత్తగూడెంకు చెందిన ఓ నాయకుడిని, అతనికి సహకరించిన మహిళను, శనివారం తెల్లవారుజమున హైద్రాబాద్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే కొత్తగూడెం కు చెందిన ఓ మహిళ జి.హెచ్.ఎం.సి లో విధులు నిర్వహిస్తున్న కొందరు కార్మికులతో ఉన్న పరిచయాన్ని ఆసరా చేసుకోని, కేటీఆర్ పిఏ గా కొత్తగూడెం చెందిన ఓ నాయకుడిని కార్మికుల కు పరిచయం చేసింది. సదరు నాయకుడు గత ప్రభుత్వ రాజకీయ నాయకుల తో ఉన్న సంబంధాలు, వారితో దిగిన ఫొటోలతో ప్రభుత్వం లో అంతా తానే అని కలరింగ్ ఇచ్చి అమాయకులైన కార్మికులను బుట్టలో వేసుకున్నాడని సమాచారం. ఆ నాయకుడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పిస్తానని మాయమాటలతో పలువురు కార్మికుల వద్ద నుండి 16 లక్షల వరకు టోకరా వేసినట్లు తెలుస్తుంది. ఇందుకు సంబంధించి కొందరు ఉన్నతాధికారుల సంతకలతో నకిలీ ఆర్డర్ కాపీలతో బాధితులను ఇన్నాళ్ల మభ్యపెట్టినట్లు సమాచారం. ప్రభుత్వం మారినా ఎంతకూ డబుల్ బెడ్ రూమ్ ల జాడ లేకపోవడంతో ఇతగాడిని సంప్రదించినా ఇదిగో అధిగో అంటూ కాలయాపన చేస్తూ తప్పించుకొని తిరుగుతుండడంతో విసుగు చెందిన కార్మికులు హైద్రాబాద్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులని ఆశ్రయించగా, శనివారం ఉదయం నాయకుడితో పాటు ఇందుకు సహకరించిన మహిళను అదుపులోకి తీసున్నట్లు సమాచారం.

## విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించడం సరైనది కాదు.

**-బడ్జెట్ ను సవరించి నిధులు పెంచాలి. పిడిఎస్యు డిమాండ్.**

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించడం సరైనది కాదని బడ్జెట్ ను సవరించి నిధులు పెంచాలని పిడిఎస్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్ప రాజేష్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చింది. కాని 31389 కోట్లు మాత్రమే కేటాయించింది. మొత్తం 2,75,891 కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో ఇది కేవలం 11.3 శాతం నిధులు మాత్రమేనని అన్నారు. ఎప్పటినుండో విద్యావేత్తలు,మేధావులు, విద్యార్థి సంఘాలు విద్యారంగం బాగుపడాలంటే కనీసం విద్యారంగానికి బడ్జెట్ లో 30 శాతం నిధులు కేటాయించాలని కోరుతున్నారని అన్నారు. శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను చూస్తే రేవంత్ రెడ్డి సర్కార్ కూడా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందని స్పష్టంగా అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే దాదాపు 6500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పెండింగ్ లో ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు కనీస సదుపాయాలు లేక కూనరిల్లుతున్నాయన్నారు. విద్యారంగం బాగుపడాలంటే ఈ నిధులు సరిపోవు కాబట్టి బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి మరిన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.



## ఈ నెల 15న జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్

**వన్ డిస్ట్రిక్ట్-వన్ ఎగ్జిబిషన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్**



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) - నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్) సహకారంతో తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ (టిఎస్ఐసి), 'వన్ డిస్ట్రిక్ట్ వన్ ఎగ్జిబిషన్' (ఓడిఓఈ) అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో వన్ డిస్ట్రిక్ట్ వన్ ఎగ్జిబిషన్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్ట్ క్రింద భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్ నగర్, నిజామాబాద్ జిల్లాలలో ఫిబ్రవరి 15, 16, 17 తేదీలలో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. కొత్తగూడెం కలెక్టరేట్, మహబూబ్‌నగర్‌లో శిల్పారామం నిజామాబాద్‌లో రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఈ ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు చెప్పారు. వ్యవసాయం, నీటిపారుదల, వ్యర్థాల నిర్వహణ, పాడి పరిశ్రమ, గ్రామీణాభివృద్ధిలో అట్టడుగు సవాళ్లను పరిష్కరించేందుకు మార్కెట్‌కు సిద్ధంగా ఉన్న తక్కువ ఖర్చుతో రూపొందించిన ఆవిష్కరణలను ప్రదర్శించడానికి వన్ డే వన్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో 30 మంది పల్లె సృజన తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ఆవిష్కర్తలను ప్రోత్సహించబడినట్లు చెప్పారు. తెలంగాణలోని గ్రామీణ ఆవిష్కర్తలు అందుబాటులో ఉన్న వస్తువులు వినియగించి రూపొందించిన స్థానిక పరిష్కారాలను ప్రోత్సహించే వేదికను రూపొందించడం జరిగినట్లు చెప్పారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో రైతులు, వాటాదారుల ప్రయోజనం కోసం వారి విస్తరణను సులభతరం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని చెప్పారు. నాబార్డ్ సహకారంతో 3 రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమం 15న కొత్తగూడెంలో, 16న మహబూబ్‌నగర్‌లో, 17న నిజామాబాద్‌లో జరగనున్నదని చెప్పారు. ఎగ్జిబిషన్ యొక్క ప్రాథమిక లక్ష్యం సాంప్రదాయ వాణిజ్య సమర్పణల నుండి భిన్నంగా గ్రామీణ ప్రాంత, అట్టడుగు ఆవిష్కరణల కోసం మార్కెట్‌ను ఏర్పాటు చేయడ, కస్టమర్ ఎంగేజ్‌మెంట్, మాన్యుఫ్యాక్చరింగ్, మార్కెటింగ్, వాల్యూ చైన్ డెవలప్‌మెంట్ వంటి వివిధ అంశాలపై దృష్టి సారించడంతో, ఈ ఈవెంట్ లబ్ధిదారులకు ఇన్వెంటివ్ సొల్యూషన్‌లను అన్వేషించడానికి, అవలంబించడానికి అమూల్యమైన అవకాశాన్ని అందిస్తుందని చెప్పారు. ఎంపిక చేసిన అట్టడుగు ఆవిష్కర్తల సమూహం ఆలోచనాత్మకంగా అందించబడుతుందని చెప్పారు. ఈ ఎగ్జిబిషన్‌లకు రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్‌పిఓలు), స్వయం సహాయకబృందాలు, స్థానికులు, కళాశాలల విద్యార్థులు సహా హాజరయ్యే అవకాశం ఉందని చెప్పారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో వినూత్న పరిష్కారాల విస్తరణ, రైతులు, స్థానిక కార్మికులకు శారీరక శ్రమను తగ్గించడం, జీవితకాల ప్రాప్యత, తక్కువ-ధర, స్థిరమైన పరిష్కారాలు, పాల్గొనే 30 ఆవిష్కర్తలకు మార్కెట్ యాక్సెస్, వ్యాపార అవకాశాలపై అవగాహన కల్పన జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ఆవిష్కరణలకు నోడల్ బాడీగా ఇన్నోవేషన్ సంస్కృతిని పెంపొందించడానికి ఉపయోగ పడుతుందని చెప్పారు. నాబార్డ్ అనేది భారతదేశపు అత్యున్నత అభివృద్ధి బ్యాంకు, ఆర్థిక, ఆర్థికేతర జోక్యాలు, ఆవిష్కరణలు, సంస్థాగత అభివృద్ధి ద్వారా స్థిరమైన, సమానమైన వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిని ప్రోత్సహించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ సంస్థ రైతులకు సాధికారత కల్పించడంలో, ఆర్థిక సమ్మేళనాన్ని ప్రోత్సహించడంలో మరియు జాతీయ అభివృద్ధి యొక్క విస్తృత లక్ష్యాలకు అనుగుణంగా గ్రామీణ ప్రకృతి దృశ్యంలో సానుకూల మార్పులను ఉత్ప్రేరకపరచడంలో చోదక శక్తిగా కొనసాగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ప్రభుత్వంలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా కల్చర్ ఆఫ్ ఇన్నోవేషన్‌ను పెంపొందించడం కోసం టిఎస్ఐసి 2017లో స్టేట్ ఇన్నోవేషన్ పాలసీ కింద ఏర్పాటు చేయబడిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించబడిన ఇన్నోవేటర్లు, స్టార్ట్-అప్‌లు, వ్యవస్థాపకులు, ఇన్నోవేషన్ ఉత్ప్రేరకాలుగా రాష్ట్రం మొత్తం అప్రోచ్‌తో సమ్మిళిత ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు వాణి, పీఆర్ మేనేజర్ ఇన్నోవేషన్ సెల్ 9441191829 జూతీ-ంఱఎవ్వశ్రీఖఅస్త్రుఖఖ.స్త్రశీజ.ఱఅ సంప్రదించాలని చెప్పారు.

## కేసుల సత్వర పరిష్కారానికి కోర్టు డ్యూటీ అధికారులు బాధ్యతగా పనిచేయాలి



**- ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

కొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్ )- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ జిల్లా పోలీసు విభాగంలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులతో శనివారం సమావేశం అయ్యారు.ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఎస్పీమాట్లాడాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోర్టు డ్యూటీ అధికారులకు సూచించారు.న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చేలా భాద్యతగా తమ విధులను నిర్వర్తించాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు .ప్రస్తుతం కోర్టు డ్యూటీ అధికారులకు విధులలో ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి,సిఐ వెంకటేశ్వర్లు,మణుగూరు సీఐ రమాకాంత్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, కొత్తగూడెం 2టౌన్ సీఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరంచే రూ.6.75 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**- మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి**

ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) - ఇల్లందు పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపేటందుకు రూ.6 కోట్ల 75 లక్షల డిఎంఎఫ్‌టి నిధులతో శాసనసభ్యులు కోరం కనకయ్య చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహింపబడతాయని ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ శంకుస్థాపనకు సంబంధించి పూర్తి వివరాలను మున్సిపల్ చైర్మన్ అందజేశారు. స్థానిక గోవింద్‌సెంటర్ నుండి చెరువుకట్ట వరకు పాకల్‌రోడ్డులో డివైడర్‌తో పాటు సెంట్రల్‌లైటింగ్, పట్టణ ప్రధాన రహదారికిరువైపులా ఫుట్పాత్ నిర్మాణం, గోవింద్ సెంటర్ నుండి సత్యనారాయణపురం వరకు సెంట్రల్ లైటింగ్, జె.కె బస్టాప్ నుండి ఆర్ అండ్ ఆర్ కాలనీ వరకు సెంట్రల్‌లైటింగ్, జగదాంబ సెంటర్ నుండి లలిత్ కళామందిర్ రోడ్డు సెంట్రల్ లైటింగ్, గవర్నమెంట్ హాస్పటల్‌లో ఇంటర్నల్ రోడ్లు నిర్మాణం కొరకు నేడు శంకుస్థాపన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్‌లు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.



# ఈనెల 16న కొత్తగూడెం పట్టణ బంద్ ను జయప్రదం చేయండి

– సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి






ఏజే రమేష్. పిలుపు .

కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్) – పట్టణంలో వస్త్ర ,వ్యాపార రంగాలు ,వివిధ రకాల కార్మికులు పనిచేసే వ్యాపార సంస్థల బంద్ సందర్భంగా సహకరించి దేశవ్యాప్త సమ్మెలో భాగస్వాములు కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ కోరారు. కొత్తగూడెం పట్టణంలో ఉన్న వస్త్ర వ్యాపార రంగాల ప్రముఖులను కలిసి దేశ వ్యాప్త సమ్మె ఈనెల 16న జరగబోతుందని ఆ సమ్మెలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కొత్తగూడెం పట్టణంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు సంస్థలు పాల్గొని విజయవంతం చేయాలని, చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు తాటిపల్లి శంకర్ బాబు, కోదుమూరు శ్రీనివాస్ లకు వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. సిఐటియు నాయకులు అన్ని రంగాల కార్మికుల వద్దకు వెళ్లి సమ్మెలో పాల్గొనాలని కొత్తగూడెం పట్టణ బందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ జె రమేష్ మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాస్తూ, ప్రజా సంక్షేమాన్ని నిర్వీర్యం చేస్తూ పరిపాలన చేస్తున్న బిజెపి విధానాలను ఎండ గట్టలని అన్నారు. ఒకవైపు నిత్యవసర సరుకుల ధరలు పెరిగి ఆకాశాన్ని అంటుతుంటే , సామాన్యులు జీవించలేని స్థితికి దిగజారారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు బడా కార్పొరేట్ కంపెనీలకు పన్నులలో రాయితీలు ఇచ్చి బ్యాంకుల ద్వారా రుణాలు అత్యధికంగా చెల్లించే విధంగా చట్టాలను ఉన్నవారికి చుట్టాలుగా మారుస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. దేశాన్ని రక్షించాలంటే దేశంలో ఉన్న పౌరులందరూ ఐక్యంగా బిజెపికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న సమయంలో ప్రతి వరుడు కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ డి వీరన్న ,జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, నాయకులు లిక్కి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ బాలాజీ కళ్యాణం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం శ్రీ బాలాజీ కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, పుష్పార్చన, అష్టోత్తరం, గోత్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని సంప్రదాయ రీతిలో , మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు.స్వామివారి కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఇది తెలంగాణ పునర్నిర్మాణ బడ్జెట్ - మంత్రి పొంగులేటి



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణను పునర్నిర్మించే విధంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఉందని రెవెన్యూ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్థికశాఖ మంత్రి బట్టి విక్రమార్క తొలిసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉందన్నారు. ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉందని, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో జాగ్రత్తగా ఆదాయ, వ్యయాలను ఆకలింపు చేసుకుంటూ ప్రజలకు ఏది అవసరమో దాన్ని గుర్తించి బడ్జెట్ ప్రవేశపెట్టిందన్నారు. అభివృద్ధి సంక్షేమానికి సమప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు 6 గ్యారంటీలను అమలు చేసేందుకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంకింద ఇళ్లు లేని వారికి ఇంటి స్థలం, స్థలమున్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల సాయం అందించడానికి బడ్జెట్‌లో రూ.7,740 కోట్లు ప్రతిపాదించడం సంతోషకరమన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రజలను తీవ్ర నిరాశపరిచింది

బీఎస్పీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్




కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – రాష్ట్రంలో ప్రజా పాలన అభాసుపాలైంది. కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నిరాశ నిస్పృహాలతో ఉన్నారు. గత ప్రభుత్వ పాలనకు ప్రస్తుత కాంగ్రెస్ పాలనకు తేడా లేకుండా పోయింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన హామీలు కూడా ఒక కారణం.ఆరు గ్యారెంటీల అమలు విషయంలో ప్రజలకు స్పష్టత ఇవ్వలేకపోయారు.రైతులకు బడ్జెట్‌లో నామమాత్రపు కేటాయింపులు ఉన్నాయి.వ్యవసాయ రంగానికి రూ. 19,746 కోట్లు పెట్టారు.వీటిలో జీతాలకే రూ. 3 వేల కోట్లు పోతాయి. మిగిలిన రూ. 16 వేల కోట్లతో రైతులకు ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తారు..? కోటి 50 లక్షల ఎకరాల భూమికి రైతు భరోసాకే రూ. 22,500 కోట్లు కావాలి. డిసెంబర్ 9న రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని మాట తప్పారు. రూ. 2 లక్షల రుణమాఫీకి రూ. 40 వేల కోట్లు అవసరం.. కానీ బడ్జెట్‌లో పైసా కేటాయించలేదు.

## తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర సమాచార– రెవెన్యూ– గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ , కాంగ్రెస్ నాయకుడు తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, పొంగులేటి అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పర్సా వెంకటేశ్వర్‌రావు, మహిళా నాయకురాలు బోడ పద్మ, నాయకులు వేముల రమణారావు, మల్లెల నరసింహారావు, దుబ్బాకుల రాము, గాలం కాటంరాజు, ధారావత్ వెంకటేశ్వర్లు, మారకాల లక్ష్మారెడ్డి, వీరబోయిన నాగేశ్వరరావు, వేముల కోటేశ్వరరావు, అహ్మద్, కార్యకర్తలు, అభిమానులు, పివిఆర్ యూత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాహిత అంశాలకు బడ్జెట్ కేటాయింపు జరపడం హర్షణీయం

– కేటాయింపులతోనే సరిపెడితే సరిపోదు

– సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ప్రజల ఆశలు, ఆకాంక్షలు అనుగుణంగానే రాష్ట్ర బడ్జెట్లో కేటాయింపులు జరిగాయని, ప్రజాహిత అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం హర్షణీయమని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన స్పందిస్తూ విద్య, వైద్యం, గృహవసతి విద్యుత్ వంటి ప్రధాన అంశాలకు పెద్ద మొత్తంలో కేటాయింపులు జరిపారన్నారు. ప్రజా పాలన అందిస్తారని నమ్మకంతోనే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని ఆ నమ్మకానికి అనుగుణంగా కేటాయింపులు జరిపినప్పటికీ నిధుల విడుదలలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టిపిఎస్‌సి కి రూ.40 కోట్లు కేటాయించడం నిరుద్యోగులకు కొంత ఊరట కలిగించే అంశం అని అన్నారు. వ్యవసాయ రంగానికి మరిన్ని నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని, కేవలం రూ.19 వేల కోట్లతోనే రైతు భరోసా ఇతర రైతు సంక్షేమ కార్యక్రమాలు, సబ్సిడీలు ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల అమలు మాత్రమే సర్వరోగ నివారణ కాదని, ఇతర అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని అన్నారు. బడ్జెట్ లోని అంశాలు, ప్రభుత్వ ఎన్నికల మేనిఫెస్టోని హామీలను అమలు చేసేందుకు కేంద్రం నుంచి రావాల్సిన అన్ని రకాల నిధులు, వాటాలు రాబట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని సూచించారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ సబ్ జూనియర్ బాలబాలికల ఎంపిక

–శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 19 వరకు సూర్యాపేట జిల్లాలో జరగబోయే 33 వ అంతర జిల్లా కబడ్డీ టోర్నమెంట్ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాలబాలికల ను ఎంపిక చేయడం జరిగింది.జిల్లా ప్రధాన కార్యదర్శి కె. స్వాతిముత్యం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా సీనియర్, టీపీసీసీ కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు హాజరై సెలెక్ట్ అయినా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కూరాకుల నరేష్, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు టీ. ప్రసాద్,వి.జంపయ్య, కే. సాయి,ఎం.నాగేంద్రబాబు పాల్గొన్నారు.



# దళారుల నుండి వెల్ఫేర్ బోర్డును కాపాడండి- సిఐటియు డిమాండ్



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్):- ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరగబోయే భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సమ్మె కరపత్రాలు పంచుతూ భద్రాచలంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. శనివారం భవన నిర్మాణ కార్మికుల కార్యాలయం నందు నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో సిఐటియు భద్రాచలం పట్టణ నాయకులు వై వి రామారావు మాట్లాడారు. సిఐటియు ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్నటువంటి భవన నిర్మాణ కార్మికులకు రక్షణ కవచంగా ఉన్న వెల్ఫేర్ బోర్డు లో దళారులు ఎక్కువయ్యారని ఆయన అన్నారు. వారిని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని ఒకవైపు నిర్మాణకార్మికులకు ఉచిత హెల్త్ క్యాంపులను మోటార్ సైకిల్ ఇస్తామని పబ్బం గడుపుకున్న గత ప్రభుత్వం దళారులను ప్రోత్సహించిందని వెల్ఫేర్ బోర్డు నిధులు కోట్ల రూపాయలను కొన్ని ప్రైవేటు సంస్థలకు బోర్డులో ఉన్న డబ్బులను కొల్లగొడుతూ మెడికల్ క్యాంపు , ట్రైనింగ్ క్యాంపులు కు తరలిస్తుందని అదేవిధంగా నిజమైన కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నిధులు నష్టపరిహారం ఇవ్వకుండా దళారులను ప్రభుత్వం ప్రోత్సహించి ఏజెంట్లను ఏర్పాటుచేసి దొంగ లెటర్లతో క్లైములు చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. సాధారణ మరణానికి 5 లక్షల రూపాయలు యాక్సిడెంట్లుగా చనిపోయిన కార్మికులకు రూ 10 లక్షలు ఇవ్వాలని వెల్ఫేర్ బోర్డు నిధులను వేరే సంక్షేమ పథకాలకు తరలించకుండా భవన నిర్మాణ కార్మికులకే ఇవ్వాలని, డిమాండ్ చేశారు. అలాగే భవన నిర్మాణ కార్మికుల అడ్డాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని,వారి పలు సమస్యల పరిష్కారానికి ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భవన నిర్మాణ కార్మికుల అత్యధిక సంఖ్యలో పాల్గొనాలనితెలిపారు. దేశవ్యాప్తంగా ప్రజా సంఘాలు వివిధ రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయని కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దెకించకుంటే రానున్న కాలంలో కార్మిక వర్గానికి హక్కులు , రక్షణ ఉండదని, దేశవ్యాప్త సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు వేలాది సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెయింటర్ సీనియర్ అధ్యక్షులు ఎస్కే జాకీర్, రాడ్ బెండింగ్ సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పిట్టల రాజబాబు, ట్రెజరర్ కిషోర్, అన్నవరం, తులసి,నాగూర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగం అభివృద్ధికి భరోసా ఇచ్చిన రాష్ట్ర బడ్జెట్

**- టిఎస్పిటిఎ జిల్లా అధ్యక్షులు లాల్ మహమ్మద్**



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - 2024-2025 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ కేటాయింపుల్లో విద్యారంగానికి 22 వేల కోట్ల రూపాయలు కేటాయించారు. దీని వల్ల గడిచిన పది సంవత్సరాలుగా ఎంతో నిరాదరణకు గురైనా విద్యారంగం అభివృద్ధి కి భరోసా ఇచ్చిందని తెలంగాణా స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (టిఎస్పిటిఎ) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి.లాల్ మహమ్మద్, కె.హెచ్.జవహర్ బాబు హర్షం వ్యక్తంచేశారు. గడిచిన పదేళ్లుగా ఉదాసీనత మరియు వివక్షత ధోరణి వల్ల, రాష్ట్రంలో విద్యారంగం 3 దశాబ్దాల వెనక్కి వెళ్లిందని అని, ఆ నష్టానికి పూరించే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయడానికి పూనుకోవడం గొప్ప ముందడుగు అని వాళ్ళ పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో తరగతి గదికి ఒకరు చొప్పున ఉపాధ్యాయులను నియమించాలని, ప్రాథమిక విద్యకు ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు, స్కావెంజర్ల నియామకం, టీచింగ్ మెటీరియల్ కు నెలకు వెయ్యి రూపాయలు మంజూరు, అంగన్వాడీ కేంద్రాలను ప్రాథమిక పాఠశాలల పరిధిలోకి మార్పు, ప్రాథమిక ఉపాధ్యాయులకు ప్రత్యేక వేతనాలు కల్పించాలని వారు కోరారు.

# భవ్య, వైష్ణవి విద్యార్థులకు న్యాయం జరగాలి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపేల్లి పవన్‌సాయి**

అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) - భవ్య, వైష్ణవి విద్యార్థులకు న్యాయం జరగాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపేల్లి పవన్‌సాయి డిమాండ్ చేశారు. శనివారం జరిగిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ బాలికల హాస్టల్లో ఈ నెల 3వ తేదీన 10వ తరగతి చదువుతున్న భవ్య వైష్ణవి అని ఇద్దరూ విద్యార్థులు చనిపోయారు. వాళ్ళు ఆత్మహత్య చేసుకోలేదని హత్య చేసి దాన్ని ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారు ఎందుకు హత్య అంటున్నారంటే ఇద్దరూ విద్యార్థులు ఒంటిపై పంటిగాట్లు సిగరెట్‌తో కాల్చిన గుర్తులు ఉన్నా గాయాలు ఉన్నాయి. ఈ దేశంలో అగ్రవర్ణాలకు మహిళలకు మాత్రమే న్యాయం జరుగుతుంది వాళ్ల పేరు మీద చట్టాలు తీసుకొస్తారు కానీ ఆ చట్టాలు మాత్రం అగ్రవర్ణాలకి ఎక్కువ కులం వాళ్లకే ఈరోజు చనిపోయిన ఇద్దరు విద్యార్థులు క్రింది కులాలకు చెందినవారు ఇంత జరుగుతున్నా కానీ మీడియా కానీ టీవీ చానల్స్ కానీ ప్రచారం చేయలేదు, ఈ ఘటన జరిగి వారం రోజులు గడుస్తున్న ప్రభుత్వం కూడా మౌనంగా ఉంది అదే ఒక రెడ్డి అమ్మాయికో బ్రాహ్మణ అమ్మాయి కో అన్యాయం జరుగుతే మాత్రం 24 గంటలు మీడియా ప్రసారాలు జరుగుతాయి పోలీసులు నిజం తెలియక ముందే కాల్చి చంపేస్తారు, అదే ఒక బీసీ ఎస్సీ ఎస్టీ కులానికి చెందిన అత్యాచారానికి గురైన కానీ అన్యాయానికి గురైన కానీ పట్టించుకోరు. భవ్య, వైష్ణవి ఇద్దరి కుటుంబాలకు న్యాయం జరగాలని వీరి హత్యకు కారణమైన వారిని వెంటనే శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు, అక్కనపల్లి నాగేంద్రబాబు, మండల నాయకులు, రెడ్డిబోయిన వెంకన్న, రాజు, రాము, సుజన్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం ఏరియాలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల సమావేశం




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) - సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు దిశా నిర్దేశాలతో కొత్తగూడెం ఏరియాలోని డిపార్ట్మెంట్స్, జిఎం ఆఫీస్ లో పనిచేయు ఉద్యోగులకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం షాలేం రాజు మాట్లాడుతూ ఫిబ్రవరి 5వ తేదీ నుండి 10 వరకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం కొత్తగూడెం ఏరియా లో జరుపుకుంటున్నట్లుగా తెలిపారు. అందులో భాగంగా చివరి రోజున శనివారం డిపార్ట్మెంట్స్, జిఎం ఆఫీస్ లో పనిచేయు ఉద్యోగులకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, బొగ్గు వినియోగత పెరిగినందువలన నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తిని చేసి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును రవాణా చేసి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో అధిగమించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితోనే ఇది సాధ్యమని, నాణ్యత గల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుదామని, సంస్థను ముందుకు తీసుకుపోదాం అని తెలియజేయడం జరిగింది. జిఎం ఆఫీస్ లో పని చేయు ఉద్యోగులకు సంస్థ ఉత్పత్తిలో ఆఫీస్ సిబ్బంది పరోక్షంగా పాలి భాగస్తులు అవుతారని, ముఖ్యంగా పర్సనల్ డిపార్ట్మెంట్, సివిల్ డిపార్ట్మెంట్, ఫైనాన్షియల్ డిపార్ట్మెంట్ వారి సమస్యలతో వచ్చిన ఉద్యోగాలకు సానుకూలంగా స్పందించి వారి సమస్యలను త్వరితగతిన పూర్తి చేసి వారికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. సమయపాలనతో ఖచ్చితమైన పని సమయాలను పాటిస్తూ వారికి కేటాయించిన విధులను నిర్వహించి సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అనంతరం డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్ మల్టీ డిపార్ట్మెంట్ టీం సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం, ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం జీవీ.కోటిరెడ్డి, ఎజిఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత, డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్, పర్సనల్ మేనేజర్ బి. శివ కేశవరావు, ఆర్.సి.హెచ్.పి ఇంచార్జ్ ఎస్.కే. కరిముల్లా, ఏరియా వర్క్ షాప్ ఇంచార్జ్ టి.శ్రీకాంత్, జిఎం ఆఫీస్ లోని అధికారులు,ఇతర ఉద్యోగులు, సూపర్వైజర్లు, అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలు







**– పోటీలను ప్రారంభించిన అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ**

చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్ చంపియన్షిప్ ఓవరాల్ చాంపియన్‌గా అదిలాబాద్ జిల్లా బద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఆథ్లెటిక్ అసోసియేషన్ అద్వర్యంలో రుద్రంపూర్ ,ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్ చంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్బంగా రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.సారంగపాణి ఒలింపిక్ జెండా ఊపి ప్రారంభించి మాట్లడుతూ 33 జిల్లా ల నుండి 800 ఆథ్లెట్‌లు పాల్గున్నరని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ పోటీలను లాంఛనం ప్రారంభించారు. ఈ సందర్బముగా దేశ ప్రతిష్టను నిలబెట్టేది క్రిడాకారులు అని తెలిపాడు. జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్‌పాషా మాట్లడుతూ ప్రొఫెసరు జయశంకర్ గ్రౌండ్ లూ నిర్వహించటం ద్వరా కార్మిక ప్రాంత క్రీడాకారులు స్ఫూర్తి పొందుతారని ముఖ్యంగా తాంద్రనారాయణ రావు ట్రస్ట్ సభ్యులు స్పాన్సర్‌గా రావడాన్ని స్వాగతించారు. ఈ కార్యక్రమంలో జిలా అథ్లెటికి అసోసియేషన్ ప్రెసిడెంట్ గొట్టపు రాధాకృష్ణ, సెక్రటరీ కె.మహిధర్, ఆర్గనైజింగ్ సెక్రటరి బి.హనుమంతరావు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ట్రేసర్ర్ రసపల్లి రాజెందర్ ప్రసాద, మాజీ ఎంపీపీ సలిగంటి శ్రీనివాసరావు, తంద్ర నాగబాబు, ఇనుగంటి రాము, ఏఐటీయూసీ కొత్తగూడెం ఏరియా జనరల్ సెక్రటరీ మల్లికార్జున రావు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకురాలు ఊకే గంగమ్మ మృతి..

**–నివాళులర్పించిన అమర్లపూడి రాము**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని గురువాయిగూడెం గ్రామానికి చెందిన సిపిఐ ఎంఎల్ (ప్రజాపంథ) పార్టీ సీనియర్ నాయకురాలు ఊకే గంగమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ (ప్రజా పంథ) నాయకులు అమర్లపూడి రాము, నియోజకవర్గ నాయకురాలు తోడెం దుర్గక్క, గంగమ్మ మృతదేహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతదేహంపై



పార్టీ జెండాను కప్పి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ క్రమంలోనే మృతురాలు గంగమ్మ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

# అయోధ్యకు బయలుదేరిన దమ్మపేట రామభక్తులు..



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – అశ్వరావుపేట నియోజకవర్గ బిజెపి కన్వీనర్ గొట్టిపళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం శ్రీరాముని జన్మ స్థలం అయోధ్యలో నూతనంగా నిర్మించిన బాలరాముడి ఆలయానికి పట్టణం నుండి రామభక్తులు తరలి వెళ్లారు. మండల కేంద్రంలోని గణపతి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తలపెట్టిన అయోధ్య బాలరామ్ మందిరాన్ని తిలకించేందుకు భారీ సంఖ్యలో రామభక్తులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా అయోధ్యకు బయలుదేరిన రామభక్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 9.1 శాతం

**– ప్రభుత్వ బడ్జెట్ విద్యారంగ సంక్షోభాన్ని గాలికొదిలేసింది**
**– ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్ర విద్యారంగం పెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సందర్భంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆశాజనకంగా లేదని ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ అభిప్రాయపడుతుంది. రాష్ట్ర బడ్జెట్లో 21,389 కోట్ల రూపాయల విద్యారంగానికి కేటాయించారు. 500 కోట్ల నూతన ప్రభుత్వ పాఠశాలల ఏర్పాటుకు, 500 కోట్ల రూపాయలు ప్రభుత్వ యూనివర్సిటీల నిర్వహణకు, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ పాఠశాలలకు సొంత భవనాలకు 1546 కోట్ల రూపాయలు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ,1000 కోట్ల రూపాయలు సాంఘిక సాంఘిక సంక్షేమ, 250 కోట్ల రూపాయలు గిరిజన సంక్షేమ పాఠశాలల నూతన భవనాల ఏర్పాటు కొరకు కేటాయించారు. శాఖల వారీగా నూతన భవనాల నిర్మాణం కోసం కేటాయించిన మొత్తం ఏమాత్రం సరిపోదు, ఈ బడ్జెట్‌తో అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ పాఠశాలలకు సొంత భవనాల నిర్మాణం కల నెరవేరదు, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న అద్దె భవనాలకు నెలకు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. 650 పై చిలుకు గురుకులాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. పాఠశాల,ఉన్నత విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం మౌళిక సదుపాయాల కల్పనకు కేటాయించిన బడ్జెట్ ఏ మాత్రం సరిపోదు. రాష్ట్రంలో 7800 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిన్నాయి. రాష్ట్ర బడ్జెట్లో సంక్షేమ వసతి గృహాలకు మెస్, కాస్మోటిక్ ఛార్జీల పెంపు ప్రస్తావన లేదు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో రాష్ట్ర విద్యారంగంలో నెలకొన్న సంక్షోభాన్ని గాలికొదిలేసింది.



# భారత దేశ ఖ్యాతిని అంతర్జాతీయంగా చాటిన మహోన్నత వ్యక్తి పీవీ

**– డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – భారత ఖ్యాతిని దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి పీవీ నరసింహారావు అని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మాజీ ప్రధాని స్వర్గీయ పాములపర్తి వెంకట నరసింహారావు కు భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న ప్రకటించడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో మండల కాంగ్రెస్ నాయకులు పీవీ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఆయనను తెలంగాణ బిడ్డగా కొనియాడారరు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ దేశ ప్రధానిగా పీవీ దేశంలోనే తెలుగు రాష్ట్రాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. దేశానికి ఆర్ధిక సంస్కరణలు తీసుకొచ్చి, దేశాన్ని ఆర్ధిక ఇబ్బందుల నుండి గట్టెకించారని అన్నారు. రాష్ట్రమంత్రిగా, కేంద్రమంత్రిగా, ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ప్రజలకు ఎన్నో సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, మాజీ జడ్పిటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, నందా నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, బాలినేని నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ బానోత్ అనిత, నాయకులు గంధం పెద్దరామయ్య, బాదర్ల జోషికుమార్, గంధం నర్సింహారావు, శాంతివర్ధన్, దారా చిరంజీవి, సామినేని వెంకన్న, బానోత్ బాలాజీ, కామచారి, లోక్యా, దయాకర్‌రెడ్డి, సత్తిరెడ్డి, జాటోత్ లక్ష్మా, బిచ్చా, షాబీర్, పున్నమ్మ, కుమార్, సత్యాల పెద్దయ్య, తోట నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 8 వేల కోట్లు ప్రభుత్వం కేటాయింపు

**– హర్షం వ్యక్తం చేసిన బీసీ సంఘం నాయకుడు ముళ్ళపూడి**



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – బీసీలకు 8000 కోట్ల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించడంపై మండల బీసీ సంఘం నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో హర్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీల సంక్షేమం కోసం, కుల సంఘాల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలకు కట్టుబడి ఉందఅన్నారు. ఈ క్రమంలోనే బీసీలను అన్ని విధాలుగా ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం అగ్రగామిగా నిలుస్తుందని ఆయన ఆశ భావ వ్యక్తం చేశారు. బీసీలకు నిధిని కేటాయించడంపై బీసీ సంఘం నుండి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# దేశంలో 100 కోట్ల మంది ఆకలి పస్తులే

**- 20 కోట్ల ఉద్యోగాల హామీ మోడి విస్మరించారు**
**- ధరలు ఆకాశంలో ప్రజల ఆదాయాలు పాతాలంలో**
**- మోడీ పాలనలో దేశం ప్రమాదకరంలో ఉంది**
**- సాయిలు ఆదర్శ కమ్యూనిస్టు**
**- సంతాప సభలో సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ నాయకులు జే.సీతారామయ్య**




కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రమాదకర పరిస్థితులను దేశ ప్రజలు ఎదుర్కొంటున్నారని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం-వరంగల్ జిల్లాల ఏరియా నాయకులు జే.సీతారామయ్య అన్నారు. శనివారం జిల్లా నాయకులు ఎల్.విశ్వనాథం అధ్యక్షతన లక్ష్మీదేవిపల్లి మండలం బంగారుచెలకలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు కోడిరెక్కల సాయిలు సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడిరెక్కల సాయిలు జీవితాంతం ప్రజలను నమ్మాడని పీడిత తాడిత ప్రజల పక్షాన దోపిడీ రహిత సమాజ నిర్మాణం కొరకు ప్రతిఘటన పోరాటమే లక్ష్యంగా ఎంచుకొని పనిచేశాడని వివరించారు. మోడి అధికారంలో ఆకలి, నిరుద్యోగం, అధిక ధరలు, అవినీతి, బంధుప్రీతి దేశాన్ని పీడిస్తున్నాయని కార్పొరేట్ సంస్థల ఏజెంట్‌గా మారిన మోడీ దేశంలో ప్రభుత్వరంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్లకు అప్పగిస్తున్నా రని దీన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఆదివాసి గిరిజన దళిత, పేదలపై దమనకాండ కొనసాగిస్తూ మరో పక్కన శ్రీరాముడి పేరుతో దేశంలో ప్రజలను మనుషుల్లో హిందుత్వ విసభిజాలను నాటుతున్నారని ఆరోపించారు. మోడి అండతో ప్రపంచంలో అత్యధిక ధనవంతుడిగా ఎదిగిన గౌతమ్ ఆదానికి మోడీ బినామీగా మారాడని,దేశంలో 80 కోట్ల మంది ప్రజలు రేషన్ బియ్యంతో అర్ధకలితో అలమటిస్తున్నారన్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న బొగ్గు తదితర ఖనిజ సంపదలని కార్పొరేట్లకు అప్పగించడం కోసం ప్రజలపై సైనిక యుద్ధం చేయించి అడవులను కార్పొరేట్లకు అప్పగిస్తున్నాడని అన్నారు.గ్యాస్ ధరలు 450 నుండి 1150 రూపాయలకు,పెట్రోల్ ధరలు 40 రూపాయల నుండి 112 రూపాయలకు,నిత్యావసర సరుకుల ధరలు మోడీ పాలనలో అడ్డు అదుపు లేకుండా పెరిగిపోయాయన్నారు. ప్రజల ఆకలి, దరిద్రం, నిరుద్యోగం, కష్టాలు బాధల నుండి పరిష్కరించడం విఫలం కావడంతో మోడీ ప్రభుత్వం రాముడు పేరుతో, గుడుల పేరుతో హిందుత్వం పేరుతో రాజకీయం చేస్తూ ప్రజలను మోస పద్ధతిలో ఓట్ల రాజకీయం చేస్తుందని విమర్శించారు. దేశాన్నిపరిశ్రమలను ప్రజలను రక్షించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే ఈ నెల 16 గ్రామీణ భారత బంద్,పారిశ్రామిక సమ్మె చేస్తున్నట్లు దీనిని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కల్తీ రాములమ్మ, కార్యదర్శి మల్లూరు సుగుణ, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు రామ్మూర్తి, కాంగ్రెస్ నాయకులు కాయల నాగభూషణం ప్రసంగించారు. కార్యక్రమంలో నరసింహ, ముత్తన్న, మారన్న కార్మిక నాయకులు రావూరి ఉపేందర్, అలీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## సోములగూడెంలో రామాలయ నిర్మాణానికి విరాళం.



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) - మండలంలోనీ సోములగూడెం గ్రామంలో శ్రీ రామమందిరం నిర్మాణానికి కమిటీ ఏర్పాటు చేసుకొని గ్రామస్థులు విరాళాలు సేకరిస్తున్నారని తెలుసుకుని బసవతారక కాలనీ నందు మీసేవ, ఆధార్ సెంటర్ నడుపుతున్న నునావత్ ప్రసాద్ (మీసేవ ప్రసాద్) స్వచ్ఛందంగా తనవంతు విరాళంగా రూ.10,016/- విరాళంగా అందజేశారు. ఈ కార్యకమంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ త్వరలోనే రామ మందిరానికి భూమి పూజ చేసి పనులు మొదలు పెడతామన్నారు.. ఎవరైనా విరాళాలు అందజేయాలని అనుకునే వారు ఉంటే గ్రామస్తులని సంప్రదించవచ్చని వారు తెలిపారు. ఈ క్రార్యక్రమంలో మీసేవ ప్రసాద్, రాజ్‌కుమార్, రఘుకుమార్, పూజలప్రసాద్, వెంకటేష్, వాసు, వెంకట్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఒకే ఊరులో ఇద్దరు యువకులు గ్రూప్ ఫోర్ ఉద్యోగాలు..

**- ఒక్కరికీ రెండు ఉద్యోగాలు**





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - పోటీ ప్రపంచంలో ఒక్క ఉద్యోగం సాధించాలంటే ఎంతో కష్టపడాలి అలాంటిది రెండు ఉద్యోగాలను ఒక యువకుడు సాధించిన ఘనత అబ్బుగూడెం గ్రామానీ చెందిన యువకుడు జుబ్బురు ప్రశాంత్ సాధించి రికార్డు సృష్టించాడు.గత పోలీస్ రిక్రూట్ మెంట్ లో పోలీస్ ఉద్యోగం సాధించి ట్రైనింగ్ కి వెళ్ళాక ముందే మరో ఉద్యోగం సాధించాడు.గ్రూప్ ఫోర్ ప్రకటించిన ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 330 వ ర్యాంక్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయిలో 5 వ ర్యాంక్ సాధించి అందరకి అరందర్శంగా నిలిచాడు.అదేవిధంగా అదే గ్రానికి చెందిన మరో యువకుడు జుబ్బురు మధు గ్రూప్ ఫోర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 330 వ ర్యాంక్ సాధించి ఖమ్మం జిల్లా స్థాయిలో 6 వ ర్యాంక్ సాధించి ఉద్యోగం సాధించి గ్రామ ప్రజలు మన్నలను పొందారు. జుబ్బురు మధు సోదరుడు దుర్గారావు కూడా అసిస్టెంట్ స్టాటికల్ ఆఫీసర్ గా ఉద్యోగం చేయడం మళ్ళీ అదే కుటుంభం నుండి మధుకి గ్రూప్ ఫోర్ ఉద్యోగం రావడంతో తల్లితండ్రులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇద్దరు యువకులుకు గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు. తల్లి తండ్రులు, అన్న ప్రోత్సాహంతో ఉద్యోగం సాధించా:మధు చిన్న నాటి నుండి అమ్మ నాన్న ఎంతో కష్టపడి వ్యవసాయం చేస్తూ చదివించారు.అన్నయ్యకు ఉద్యోగం రావడంతో అప్పుడు నేను ఎంతో సంతోష పడ్డా అదే సంతోషం ఇప్పుడు నాకు ఉద్యోగం రావడంతో రెట్టింపు ఆనందం వుంది.తల్లితండ్రులు చేసిన కష్టానికి ప్రతిఫలంగా ఉద్యోగాలు సాధించడం చాలా ఆనందంగా ఉంది.ప్రతి విషయంలో అన్నయ్య దుర్గారావు సలహాలు తీసుకొని ఇల్లు వదిలి హైద్రాబాద్ వెళ్లి ప్రత్యేకంగా ఒక రూం తీసుకొని ఎన్నో కష్టాలు పడి చదువుకొని ఉద్యోగం సాధించడంతో కష్టానికి తగిన ఫలితం దక్కింది.

## ఈ నెల 15 సేవాలాల్ జయంతి సందర్భంగా ఐచ్ఛిక సెలవు

**- టిటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు బానోత్ రాములు నాయక్**



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - ఈ నెల 15 న జరిగే శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకకు తెలంగాణ రాష్ట్రంలో జిల్లా సంపూర్ణంగా ఏజెన్సీ జిల్లా కనుక అత్యధిక బంజారా ఉపాధ్యాయులు పనిచేస్తున్నందున ఈ జయంతి వేడుకకు హాజరయ్యేందుకు సీఎం పత్రికలో ఐచ్ఛిక సెలవు ప్రకటన చేసి ఉన్నారని టిటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు బానోతు రాములునాయక్ తెలిపారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రియాంకఅలా, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బానోత్ గన్యా, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారిలను కలిసి బంజారా ఉపాధ్యాయులందరికీ ఓడి అనుమతి కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ అధికారిక ప్రకటన అనంతరం ఖచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భూక్య మోహన్‌రాథోడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సపావత్ బాలకృష్ణచౌహన్, జిల్లా సహా అధ్యక్షులు జాటోత్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

